


17వ శతాబ్దంలోనే బహుజన రాజుగా నిలిచిన పాపన్న.. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలి మంత్రులు శ్రీధర్ బాబు లక్ష్మణ్ కుమార్ వివేక్

2వ పేజీలో...

## సమ సమాజ స్థాపన కోసం పోరాడిన యోధుడు





# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 14 ఆగష్టు, 2025 16 పేజీలు



# చిత్రం.. బదిలీలు

## సహకరిస్తే సరి లేకుంటే బదిలీ..

# విచిత్రం

## కుర్చీ వదలని ఘనులు


15 ఏళ్లుగా పాతుకు పోయారు

ప్రశ్నిస్తే బదిలీ....

విసిని తప్పుదోవ పట్టిస్తున్నారా..?

2 లో..

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త: శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధిలో కాకుండా ఎప్పుడూ వివాదాలతో వార్తల్లో నిలవడం పరిపాటిగా మారింది... ఈ మధ్య కాలంలోనే కొత్త వివాదం ఒకటి తెరపైకి వచ్చింది.... సాధారణంగా అధికారులు మారినప్పుడు ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణము.. అదేమి విచిత్రమో ఏమో గానీ కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేసే కొంతమంది సిబ్బంది బదిలీ యూనివర్సిటీలో చర్చనియంశంగా మారింది.. ఈ విషయంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం....



## అడ్డగోలు ఆరోపణలు సరికాదు

జీవో 17పై ప్రవీణకు సరైన అవగాహన లేదు

గత ప్రభుత్వంలో అడ్డగోలు తప్పులు..

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌పై మండిపడ్డ అడ్లూరి

2 లో..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: గత ప్రభుత్వంలో అడ్డగోలుగా తప్పులు చేసి నేడు మాపై తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదని టిఆర్ఎస్ నేత ప్రవీణ్ పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ మండిపడ్డాడు. జగిత్యాల కేంద్రంలో ఏర్పాటైన మెడికల్ కాలేజీ గెస్ట్ హౌస్‌లో బుధవారం రోజున రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి ఐక్యంగా పోరాడుదాం

తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుదాం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్



2లో

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త. మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి ఐక్యంగా పోరాడుదామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. నాషా ముక్త్ భారత్ అభియాన్ 2025లో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియో గానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ హాజరై అధికారులు, సిబ్బందితో కలిసి మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయించారు.

## ఆర్‌టిఐను ధిక్కరించిన

# మెజిస్ట్రేట్‌లు...

ఈనెల 19న కమిషన్ ఎదుట హాజరుకావాలని నోటీసుల జారీ

మెజిస్ట్రేట్ స్థాయి అధికారుల ధిక్కరణపై పెదవి విరుపు

సమాచార హక్కు చట్టాన్ని దిగజార్చడంపై మండిపాటు

చిట్యాల, ఆగస్టు 13 ప్రభాతవార్త : సమాచార హక్కు చట్టం 2005 ప్రజల చేతిలో వజ్రాయుధమని పౌరులు అడిగిన సమాచారాన్ని చట్టంలో పొందుపరిచిన గడువు లోపు ఇవ్వాల్సిన బాధ్యత ఉంటుం దని కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు పరిచింది. ఇందుకు భిన్నంగా చిట్యాల, టేకుమట్ల మండలాలకు చెందిన తహసిల్దారులు వ్యవహరించిన తీరు విమర్శలకు దారి తీసింది.

16లో

# అడ్డగోలు ఆరోపణలు సరికాదు

### జీవో 17పై ప్రవీణకు సరైన అవగాహన లేదు

### గత ప్రభుత్వంలో అడ్డగోలు తప్పులు..

### బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌పై మండిపడ్డ మంత్రి అడ్లూరి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గత ప్రభుత్వంలో అడ్డగోలుగా తప్పులు చేసి నేడు మాపై తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదని టిఆర్ఎస్ నేత ప్రవీణ్ పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ మండిపడ్డాడు;; జగిత్యాల కేంద్రంలో ఏర్పాటైన మెడికల్ కాలేజీ గెస్ట్ హౌస్‌లో బుధవారం రోజున రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. "తప్పులు మీరు చేసి మమ్మల్ని బదునాం చేస్తారా?" అంటూ మంత్రి ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యలపై ఎప్పుడైనా ఆర్ఎస్ ప్రవీణ్ స్పందించారా? అని ఆయన నిలదీశారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రవీణ్ ఏం చేశారో అందరికీ తెలుసని మంత్రి వ్యాఖ్యానించారు. "బి ఎస్ పి నేతగా ఉన్నప్పుడు కేసీఆర్ గురించి ఏం



మాట్లాడవో వీడియోలు బయట పెట్టమంటావా?" అంటూ హెచ్చరించారు. జీవో 17 గురించి కూడా ప్రవీణ్‌కు సరైన అవగాహన లేదని విమర్శించారు. కోడిగుడ్ల కొనుగోలు వ్యవహారంలో 600 కోట్ల అవినీతి జరిగింది అనే ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్న అడ్డగోలుగా ఆరోపణలు చేయడం మానుకోవాలి మరోసారి అవగాహన లేకుండా మాట్లాడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు దోచుకోవడం మీకు అలవాటు, మాకు కాదు అంటూ మండిపడ్డారు. ఈ సమావేశంలో జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , పొలాస నందయ్య జిల్లా పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### సమ సమాజ స్థాపన కోసం


# పోరాడిన యోధుడు

### 17వ శతాబ్దంలోనే బహుజన రాజుగా నిలిచిన పాపన్న

### ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలి మంత్రులు

### శ్రీధర్ బాబు లక్ష్మణ్ కుమార్ వివేక్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** సమసమాజ స్థాపన కోసం పోరాడిన బహుజన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన ఆశా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డు బైపాస్ చౌరస్తాలో జగిత్యాల జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు కార్యక్రమం సభ నిర్వహణ బాధ్యుడు విగ్రహం దాత డాక్టర్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ అధ్యక్షతనలో "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్" మహారాజ్ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఎస్సి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కార్మిక శాఖ మంత్రి గుడిసె వివేక్ వెంకటస్వామి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మంత్రి శ్రీధర్ బాబు, మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని సబ్బండ వర్గాలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో ఎప్పటికీ నిలిచి ఉంటుందని తెలిపారు. మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాడడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. మంత్రి వివేక్ మాట్లాడుతూ 17వ శతాబ్దంలోనే బహుజన రాజుగా చరిత్ర పుటల్లో నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు. 375 సంవత్సరాల క్రితమే కుల మత జాతి విభేదాలు లేకుండా సమ సమాజ స్థాపన కోసం గొప్ప పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు పాపన్న అని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎంపీ మధుయాస్కి గౌడ్, మాజీ మంత్రులు గొడిసెల రాజేశం గౌడ్, టి. జీవన్ రెడ్డి, జువ్వాడి నర్సింగరావు, మాజీ జడ్పీ చైర్ పర్సన్లు, తుల ఉమ, దావ వసంత, భోగ శ్రావణి, ఆడువాల జ్యోతి, గుడాల రాజేష్ గౌడ్, సల్లూరి రాజు గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు, మండల గౌడ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.





# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

### మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి ఐక్యంగా పోరాడుదాం

### తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుదాం

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.** మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి ఐక్యంగా పోరాడుదామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. నాషా ముక్త్ భారత్ అభియాన్ 2025లో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియో గానికి వ్యతిరేకం గా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ హాజరై అధికారులు, సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నాషా ముక్త్ భారత్ అభియాన్‌ను అమలు చేస్తోందని అన్నారు. ఈ అవగాహన ప్రచారం యొక్క 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు మరియు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరే ట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా సరఫరా సాగుచేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, ఎంతటి వారైనా ఉపేక్షి ంచేది లేదని, కేసులు నమోదు చేసి, షీట్స్ ఓపెన్ చేసి పీడియాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడా నికి మన ఐక్య నిబద్ధతకు శక్తివంతమైన చిహ్నంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఎఓ శ్రీనివాస్, యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, సిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ సతీష్, పిసిఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు భీమేష్, శ్రీనివాస్, ఆర్ఐలు శ్రీనివాస్ వామనమూర్తి, సిపిఓ సూపరింటెంట్‌లు ఇంద్రసేనారెడ్డి సందీప్, సంధ్య, వివిధ విభాగాలకు చెందిన ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



# చిత్రం.. బదిలీలు. విచిత్రం

### కుర్చీ వదలని ఘనులు

### 15 ఏళ్లుగా పాతుకు పోయారు .. ప్రశ్నిస్తే

### బదిలీ... విసిని తప్పుదోవ పట్టిస్తున్నారా..?

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:**

శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధిలో కాకుండా ఎప్పుడూ వివాదాలతో వార్తల్లో నిలవడం పరిపాటిగా మారింది... ఈ మధ్య కాలంలోనే కొత్త వివాదం ఒకటి తెరపైకి వచ్చింది.... సాధారణంగా అధికారులు మారినప్పుడు ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణము.. అదేమి విచిత్రమో ఏమో గానీ కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేసే కొంతమంది సిబ్బంది బదిలీ యూనివర్సిటీలో చర్చనియంశంగా మారింది.. ఈ విషయంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం....

**కొంతమందికే బదిలీ:**

కొంతమంది యూనివర్సిటీ సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, స్వీపర్, అటెండర్ లకు మాత్రమే బదిలీ వెనుక కక్ష్య సాధింపు చర్యలు ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి..బదిలీలు సర్వసాధారణము అయినప్పటికి, ప్రాధాన్యత లేని విభాగాల్లో పనిచేస్తున్న కొంతమంది కిందిస్థాయి సిబ్బంది వెనుక కక్ష్య సాధింపు రాజకీయాలు యూనివర్సిటీ లో కొనసాగుతున్నాయి. ప్రభుత్వ శాఖల్లో రెగ్యులర్ ఉద్యోగులకు ఎక్కువ శాతం బదిలీలు జరుగుతా యి కానీ అవుట్ సోర్సింగ్ సిబ్బందికి ఎక్కువ శాతం బదిలీలు ఉండవు. ఎందుకంటే వారికి ఎటువంటి అలవెన్స్ లు ప్రభుత్వం నుంచి వారికి రావు. అందుకే స్థానికులనే అవుట్ సోర్సింగ్ పోస్టులకు ఎంపిక చేస్తారు.

**15 ఏళ్లుగా ఒకే పోస్ట్:**

యూనివర్సిటీ ప్రారంభం అయిన కొద్దిరోజులకే అప్పటి రాజకీయ నాయకుల అండదండలతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం సంపాదించారు.. అప్పటి నుంచి యూనివర్సిటీకి వచ్చే వైస్ చాన్సలర్ లకు దగ్గర ఉండే కీలక పోస్టుల్లో ఉంటూ.. వాళ్ళకి నచ్చని వాళ్ళను ఎక్కడికైనా బదిలీ చేయిస్తారు.. అవసరమైతేవాళ్ళకి కనబడకుండా ఉండే పోస్టులు చేసేలా బదిలీ చేయిస్తూ వాళ్ళ మార్క్ చూపించడంలో వారికి వారే సాటి... ఓడలు బండ్లు..బండ్లు ఓడలు అవుతుంటాయి..సరిగ్గా గత వైస్ చాన్సలర్ పదవి బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే వారి ప్రవర్తన గమనించి..వాళ్ళు చెప్పే వాటికి అప్పట్లో పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు...అందుకే ఆ సమయంలో వైస్ చాన్సలర్ కి సన్నిహితంగా ఉన్నవారినీ మాత్రమే ,ప్రస్తుతం టార్గెట్ గా పెట్టుకొని బదిలీల ప్రక్రియకి తెరలేపారనే ఆరోపణలు ఉన్నాయి..అందుకోసం ప్రస్తుత వైస్ చాన్సలర్ నీ సైతం తప్పుదోవ పట్టిస్తూ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు సమాచారం..

**నో బదిలీ:**

యూనివర్సిటీలో వాళ్ళకి మాత్రం ఒకే విభాగంలో ఏళ్ళ తరబడి విధులు నిర్వహిస్తున్నప్పటికీ బదిలీ లేకపోవడం వెనుక అసలు విషయం ఏమిటి అనే అనుమానాలు యూనివర్సిటీ వర్గాల్లో మొదలయ్యాయి.. ఆ విభాగాల్లో ఎందుకు ఇన్ని సంవత్సరాలుగా కొలువు చేస్తున్నారు... ఆ కొలువు వెనుక ఏమైనా రహస్యం ఉందా అంటే, ఉంది అనే సమాధానాలు వినిపిస్తున్నా యి... వాళ్ళు కొలువులు నిర్వహించే చోటు, యూనివర్సిటీకి ప్రధానమైన విభాగం.. అక్కడ డబ్బులు, లెక్కలు, ఖర్చులు, వచ్చేవి పోయేవి అన్ని వాళ్ళ ఆధీనంలోనే ఉంటాయి. ఇంకేముంది అక్కడ కొలువు ఎవరైనా వదులుకుంటా రా వాళ్ళు కూడా అదే పనిచేస్తున్నారు..

**గతం పునరావృతం అయ్యేనా:**

గతంలో ఇలాగే ఒకరిపై ఒకరు ఆరోపణలు,విమర్శలు చేసుకుంటే యూనివర్సిటీ నిత్యం వార్తల్లో నిలిచింది...ఇప్పుడు అటువైపు మళ్ళీ దారి తీసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నట్లు యూనివర్సిటీ పరిస్థితులు చెప్పకనే చెప్తున్నాయి..ఇప్పటికైనా అంతర్గత విభేధాలు,కక్ష్య సాధింపు రాజకీయాలకు తావులేకుండా యూనివర్సిటీ అభివృద్ధికివైస్ చాన్సలర్ ప్రత్యేక చొరవ చూపించాలని సిబ్బంది కోరుతున్నారు.. ప్రొఫెసర్ ఉమేష్ కుమార్, ( వైస్ చాన్సలర్,శాతవాహన యూనివర్సిటీ) :యూనివర్సిటీలో దశలవారీగా బదిలీలు చేపట్టడం జరుగుతుంది.. ఎవరిపై కక్ష్య సాధింపు చర్యలు ఉండవు.. యూనివర్సిటీ అభివృద్దే నా ప్రధాన ఎజెండా...



# మాదక ద్రవ్యాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటం కేవలం ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాక, సామాజిక కర్తవ్య గా గుర్తిస్తూ, మాదకద్రవ్యాల రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం మేరకు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామి అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, అనే ఈ వార్త కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తాను అని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని



ప్రతిజ్ఞ చేయడం జరిగింది. కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొనడం జరిగిందిఈ యొక్క కార్యక్రమంలో ఏ ఓ శశికళ, డి సి ఆర్ బి ఎస్ బి,ఐ టి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫిక్ ఖాన్ ర ఐ లు కిరణ్ కుమార్, సైదులు , ఇతర పోలీసు అధికారులు పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇద్దరు అంతర్ జిల్లా దొంగల అరెస్ట్

### ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసలై చోరీలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:




నగరంలోని వివేకానందపురిలో రెండు అపార్ట్‌మెంట్‌లలో ఈ నెల 6న జరిగిన చోరీలకు సంబంధించి ఇద్దరు అంతర్ జిల్లా దొంగలను త్రీ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. పట్టుబడిన నిందితులిద్దరిని బుధవారం కమిషనరేట్ కేంద్రంలో సిపి గౌస్ ఆలం మీడియా ముందు హాజరు పరిచి వివరాలు వెల్లడించారు.వివేకానందపురిలోని భార్గవి ఎంక్లేవ్, వెంకటేశ్వర రెసిడెన్సీలలోని రెండు ప్లాట్‌లలో సుమారు 32 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఈ కేసులను సవాలుగా తీసుకున్న త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ జి. జాన్ రెడ్డి, ఇతర సిబ్బందితో కలిసి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితులు దినేష్ రాజ్ పురోహిత్( 30) , కొత్తోజు సందీప్ చారి ( 26) లకు చర్లపల్లి జైలులో పరిచయం ఏర్పడింది. బయటకు వచ్చాక, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగొట్టుకుని ఆర్థికంగా చితికిపోయారు. దీంతో అప్పులను తీర్చుకోవడానికి దొంగతనాలకు అలవాటు పడ్డారు. ఈ క్రమంలో కరీంనగర్లో చోరికి పాల్పడినిందితులు చోరీ చేసిన బంగారాన్ని యెల్లారెడ్డిగూడలోని ఒక ఫైనాన్స్ ఇన్స్టిట్యూషన్‌లో కుదువబెట్టి డబ్బులు తీసుకున్నారు. ఆ డబ్బుతో జగన్ సింగ్ ఖరీదైన బైక్ కొనుగోలు చేశాడు. పట్టుబడిన నిందితుల వద్ద చోరీ సొమ్ము రికవరీ చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు సిపి తెలిపారు.ఈ కేసును త్వరితగతిన ఛేదించిన ఏసీపీ ఎన్. వెంకటస్వామి, సీసీఎస్ ఏసీపీ నరసింహులు, త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ జి. జాన్ రెడ్డి, సీఐ ప్రకాష్, ఎస్.ఐ. చేరాలు, రమేష్ లతో పాటు సిబ్బంది సాయి నేత్ర, ప్రశాంత్, సురేందర్, అభినవ్, ఫరీద్, నరేష్, సురేందర్ పాల్ సింగ్, హెడ్ కానిస్టేబుల్ హసనొద్దీన్, పీసీ లు రవీందర్ , సిబ్బందిని సిపి అభినందించారు.

## అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రోజున అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. రామంచ గ్రామానికి చెందిన కాస్తం మంగయ్య అను వ్యక్తి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పోలీసులు ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై సాయికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేయడం చట్ట విరుద్ధమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా ఈ తరహా అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అక్రమంగా ఇసుక తరలించే క్రమంలో పట్టుబడిన వారు ఎవ్వరైనా కూడా ఉపేక్షించేది లేదని, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అంటున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను చల్మెడ లక్ష్మి నరసింహరావు బుధవారం పరామర్శించారు. మండ లంలోని ఊరు తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త అజ్మీరా తిరుపతి భార్య అనారోగ్యం తో మృతి చెందగా, నిమ్మపల్లి గ్రామానికి చెందిన అనుముల మహేందర్ ప్రమాదవశాత్తూ కరెంట్ షాక్ గురై మరణించగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఆయన వెంటసెస్ వైస్ చైర్మన్ తిరుపతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్,సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి,మాజీ సర్పంచులుకదిరే శ్రీనివాస్,రాములు నాయక్, నాయకులు ప్రతాప్ రెడ్డి, దొంతరవేణి శ్రీనివాస్, ప్రవీణ్, బాల్ రెడ్డి, రమేష్,శ్రీనివాస్ శివతేజ రావు ఉన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### చందుర్తి ఎస్ఐ రమేష్

చందుర్తి,ఆగస్టు 13: ప్రభాత వార్త:



మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చందుర్తి ఎస్సై జిల్లెల్ల రమేష్ అన్నారు.బుధవారం చందుర్తి మండలం మర్రిగడ్డ ప్రభుత్వ పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నషా ముక్త్ భారత అభియాన్ ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై రమేష్ విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలను వివరించారు. డ్రగ్స్ ఒకసారి అలవాటు అయితే వ్యక్తి ఆరోగ్యం, భవిష్యత్తు, కుటుంబం, సమాజం నాశనం అవుతుందని హెచ్చరించారు.విద్యార్థులు డ్రగ్స్ రహిత జీవన శైలి పాటించడం, చుట్టుపక్కల వారు మాదక ద్రవ్యాలకు బారిన పడకుండా చూడడం, వాటి విక్రయం, కొనుగోలు, అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై అధికారులకు సమాచారం అందించడం, డ్రగ్స్ లేని సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం లవ్వాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ ఈ రమేష్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల సర్కిల్ ఇరిగేషన్ సుపెరిండెంట్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టినయం. రమేష్ జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛన్ని అంద జేశారు.వెంట ఈఈ చక్రూ నాయక్, భాస్కర్ ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

## జల్సాలకు అలవాటు పడి చోరీలకు పాల్పడ్డ దొంగ అరెస్ట్ అరెస్ట్

- -వివరాలను వెల్లడించిన పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్
- -3తులాల బంగారు హారం, 25 తులాల వెండి పట్ట గొలుసులు
- -10 తులాల రెండు వెండి మొలతాడు స్వాధీనం

పెద్దపల్లి, ప్రభాతవార్త:





మద్యానికి, జల్సాలకు అలవాటు అయ్యి చోరీలకు పాల్పడిన దొంగను అరెస్ట్ చేసి నట్లు పెద్దపల్లి డిసిపి కరుణాకర్ తెలిపారు. బసంతనగర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్, ఎసిపి గజ్జి కృష్ణ అరెస్ట్ వివరాలను వెల్లడిరచారు. జల్సాల కోసం చోరీలకు పాల్పడిన పెద్దంపేటకు చెందిన పరకాల అశోక్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి 3తులాల బంగారు హారం, 25 తులాల వెండి రెండు జతల పట్ట గొలుసులు, 10 తులాల రెండు వెండి మొలతాడు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మే 18న ఈసాలతక్కళ్లపల్లి గ్రామంలో దాడి నాగరాజు ఇంటికి తాళం వేసి ఉండగా, తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న 2 తులాల బంగారు గొలుసును దొంగిలించాడని, దీంతో వచ్చిన డబ్బులతో జల్సాలకు వాడుకున్నాడని తెలిపారు. తన వద్దనున్న డబ్బులు అయిపోయాక జులై 20న ఈసాల తక్కళ్లపల్లి గ్రామంకు చెందిన పెసరి మల్లేష్ ఇంటికి తాళం వేసి ఉండగా పగల గొట్టి 3 తులాల బంగారు హారాన్ని దొంగిలించాడని తెలిపారు. ఆ హారాన్ని తన వద్దనే పెట్టుకొని జులై 26న మద్యం సేవించి, తాగిన మైకంలో సుల్తానాబాద్‌కు వెళ్లి అక్కడ రాత్రి సమయంలో ఒక ఇంటికి తాళం వేసి ఉండగా, తాళాన్ని పగల గొట్టి బీరువాలుఒ ఉన్న వెండి, బంగారు ఆభరణాలను దొంగిలించాడని తెలిపారు. తాగిన మైకంలో బంగారు ఆభరణాలను ఎక్కడ పడేశాడని తెలిపారు. మిగతా వెండి వస్తువులను ఈసాల తక్కళ్లపల్లి గ్రామంలో దొంగిలించిన 3 తులాల బంగారు హారాన్ని పెద్దపల్లికి అమ్ముకుందామని తీసుకెళ్తుండగా పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకున్నట్లు తెలిపారు. అతన్ని విచారించి, వెండి, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని, సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం నిందితున్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. నేరస్తుని చాకచక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పెద్దపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొండపాక ప్రవీణ్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆర్.స్వామి, హెడ్ కానిస్టేబుల్ నరేందర్, కానిస్టేబుల్ శరత్, శ్రీనివాస్, అనిల్ కుమార్, శివ కుమార్, రవీందర్, అనిల్‌లను డిసిపి, ఎసిపి అభినందించారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాకు పలు కార్యక్రమాల నిమిత్తం విచ్చేసిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకరిని, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, రవాణా సదుపాయాల విస్తరణ, బీసీ సంక్షేమ పథకాల అమలు, మరియు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే చర్యలపై సవివరంగా చర్చించారు.

# కోరుట్ల వార్త

# కోరుట్ల కోట బురుజులను రక్షించాలని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ కు వినతి

**కోరుట్ల, ప్రభాతవార్త :**
చారిత్రక నేపథ్యం వున్న కోరుట్ల కోట బురుజులు కోనేరు వాటి స్థలాలు అన్యాక్రాంతం అవుతూ కబ్జాదారుల కబంధహస్తాల్లో బందీ అవుతున్నాయని వాటిని రక్షించాలని కోరుతూ నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ కు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, సిపిఐ, సిపిఎం, న్యూడెమోక్రసీ, అంబేద్కర్ సంఘాల జిల్లా నాయకులు చెన్న విశ్వనాథం, చింత భూమేశ్వర్, తిరుపతి నాయక్, భూపెల్లి నగేష్ లు కలిసి వినతి చేశారు. నిజామాబాద్ లోని ఎంపి నివాసంలో ఎంపీ ధర్మపురి అరవింద్ ను కలిసిన నాయకులు కోరుట్ల కోట బురుజులు వాటి పుర్వాపరాలు స్థలాల రక్షణకై అనేక రకాలుగా తాము పోరాటాలు చేస్తున్నప్పటికీ లక్ష్యం నేరవేరడం లేదని వివరించారు. కొందరు స్థానిక నాయకులు రియల్టర్లతో కుమ్మక్కై దసరా ఉత్సవాలలో అనవాయితీగా వస్తున్న దుర్గాదేవి మహిషాసుర వధ స్థలంతో పాటు కోట బురుజులను, కోనేరును అనుకొని వున్న స్థలాలను పాత జీవోల స్థానంలో కొత్త జీవోలు తీసుకవచ్చి భూములను అమ్మేసి భవిష్యత్తులో బురుజులు భూస్థాపితం చేయాలనే కుట్ర చేస్తున్నారని, వాటిని తమరే కాపాడాలని స్థానిక పార్లమెంట్



సభ్యులుగా, కోరుట్ల మనవడిగా పట్టణ ప్రజలకు న్యాయం చేయాలని కొత్త జీవోలను రద్దు చేసి బురుజుల స్థలాల్లో నూతన మార్కెట్, అహ్లాదకరమైన పార్కును ఏర్పాటు చేయాలని ఎం పి అరవింద్ ను కోరారు. ఈవిషయంలో ఎంపీ సానుకూలంగా స్పందించారని పురవాస్తు శాఖతో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు కోట బురుజుల పరిరక్షణ సమితి నాయకులు తెలిపారు.

# ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీని తొందరగా తెరిపించాలి

### మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేసిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** కోరుట నియోజకవర్గం మల్లాపూర్ మండలం ముత్యంపేట లో గత టిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన నిజాం చక్కర కర్మాగారాన్ని తిరిగి తెరిపించాలని జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు వినతి పత్రం అందజేశారు. ఈ ప్రాంతంలో నీటి వసతి చెరుకు లభ్యత కూడా ఎక్కువగా ఉంటుందని కాబట్టి మిగతా ప్రాంత లోని ఫ్యాక్టరీలతో కాకుండా ఈ క్రషింగ్ సీజన్లో ముత్యంపేట ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం చక్కెర కర్మాగారం పై చేసిన 180 కోట్ల రూపాయల అప్పును చెల్లించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి, కోరుట్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, తిరుమల గంగాధర్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మేకల నరసయ్య, అంతడుపుల నర్సయ్య, తెడ్డు విజయ్ తదితరులు ఉన్నారు

# మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞా

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు, కోరుట్ల పోలీస్ ఆధ్వర్యంలో "నషా ముక్త్ భారత్ అభియాన్ "లో బాగంగా, పబ్లిక్, యూత్ ను మాస్ గాథరింగ్ చేసి కార్గిల్ చౌరస్తా వద్ద, "మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ" చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇనస్పెక్టర్ సురేష్ బాబు, ఎస్ఐ చిరంజీవి, సిబ్బంది, 200 మంది ప్రజలు పాల్గొన్నారు

# గణేశ నవదుర్గా మండలి కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత దేవాలయంలో గణేశ నవదుర్గా మండలి నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య చేయించారు. గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులు సంఘ అభివృద్ధికి కృషి చేయాలని, అలాగే ఆలయ అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ శాయశక్తులా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్, ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య, సహాయ ఎన్నికల అధికారులు సంకు అశోక్, కటుకం గంగారాం, భోగ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ కమిషనర్ రవీందర్



**కోరుట్ల, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక లో భాగంగా ఈ రోజు మున్సిపల్ కమిషనర్ రవీందర్ వర్షాకాలం దృష్ట్యా పలు వార్డులలో శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి అందులో ఉన్న వారిని వెంటనే ఖాళీ చేయించి, రిపేరు చేసుకోవాలని, కూల్చి వేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కోరుట్ల మున్సిపాలిటీ లో శిథిలావస్థలో ఉన్న భవనాలను వెంటనే ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతానికి తరలించమన్నారు. కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్:9100039255 అత్యవసర సమయంలో సహాయం కొరకు ఈ నెంబర్ కి కాల్ చేయాలని కోరారు.

# నవ భారత్ సాక్షరతా మండల స్థాయి శిక్షణ

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య ల ఆధ్వర్యంలో బుధవారం హుజురాబాద్ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నవ భారత్ సాక్షరతా కార్య క్రమం (ఉల్లాస్) మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో హుజురాబాద్ మండలంలోని రూరల్, అర్బన్ పరిధిలోని గ్రామ పంచాయతీ, వార్డు విఓఏ/ఎస్ఎల్ఎఫ్ లకు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా మార్చేందుకు కృషి చేయాలని, ప్రతి గ్రామంలో ఉల్లాస్ కార్యక్రమం కింద నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందని, పది మందికి ఒకరి చొప్పున వాలంటరుగా నియమించడం జరుగుతుందని, వారు మూడు నెలల్లో నిరక్షరాస్యులు అయిన వయోజనులను అక్షరాస్యులుగా మార్చే బృహత్తర కార్యక్రమంలో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్పి తిరుపతి, ఏపిఎం జ్యోతి, సిఎల్ఆర్పీ మల్లీశ్వరి, రిసోర్స్ పర్సన్స్ పి. శ్రీనివాస్, అల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల డిపో ఉద్యోగులందరికీ అభినందనలు

### డిపో మేనేజర్ మనోహర్



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** కోరుట్ల డిపో కండక్టర్,డ్రైవర్, ఉద్యోగులంతా రాఖీ పండుగను పురస్కరించుకొని రాఖీ పండగ సందర్భంగా ప్రతి ఒక్కరూ వారి యొక్క విధి నిర్వహణను అంకితభావంతో పనిచేసి అత్యధిక ఆదాయం తీసుకొచ్చినందుకు గాను సంస్థలో ఉన్న ఉద్యోగు లందరిని ఎం.డి సజ్జనార్, కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కరీంనగర్ రీజినల్ మేనేజర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అత్యధిక ఆదాయం తీసుకొచ్చినందుకు ప్రతి ఒక్కరికి స్వీట్ బాక్స్ పంపిణీ చేసి, విధి నిర్వాహణను అంకితభావంతో పనిచేసి కోరుట్ల డిపోకు అత్యధిక ఆదాయాన్ని తీసుకురావాలని డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరిటెండెంట్ గంగారాం, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల దుష్ప్రభావాల పై అవగాహన కార్యక్రమం

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్‌లోని ఎంజేపిటిబీసీ పాఠశాలలో కమలాపూర్ పోలీస్ "నిషా ముక్త్ భారత్" ప్రచారంలో భాగంగా అవగాహన కార్యక్రమం, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమం మద్యం, గుట్కా, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం నుండి విద్యార్థులను, సమాజాన్ని దూరంగా ఉంచడం. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఇన్స్పెక్టర్ ఈ. హరికృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్ ఎ. మధు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. మత్తు పదార్థాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో, అలాగే చట్టపరమైన చర్యలు, సమాజంలోని ఇతర సమస్యల గురించి వివరించారు. విద్యార్థులు "మత్తు రహిత భవిష్యత్తు" కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రతిజ్ఞ ద్వారా వారు మద్యం, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటానికి, మంచి అలవాట్లు అలవరుచుకోవడానికి ప్రతిజ్ఞాబద్ధులయ్యారు. కమలాపూర్ ఇన్స్పెక్టర్ ఈ. హరికృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలను పాటించాలని, మంచి మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టాస్క్ కోర్సుల పట్ల అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**యువతకు ఉపాధి కల్పనపై డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌లతో సమావేశం**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

జిల్లాలో ఉన్న ప్రాంతీయ టాస్క్ సెంటర్ ద్వారా అందించే కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష యువతకు ఉపాధి కల్పనపై డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన జిల్లాలో డిగ్రీ ఇంజనీరింగ్ వివిధ వృత్తి కోర్సులు చదివే విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు లభించేలా వారికి అవసరమైన వివిధ నైపుణ్యాలలో శిక్షణ అందించేందుకు ప్రాంతీయ టాస్క్ సెంటర్ ద్వారా వివిధ కోర్సులు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి టాస్క్ కేంద్రంలో శిక్షణ పొందిన విద్యార్థులకు మల్టీ నేషనల్ కంపెనీల నుంచి 3 నుంచి 7 లక్షల ప్యాకేజీలతో ఉద్యోగ అవకాశాలులభిస్తున్నాయని అన్నారు .ఆగస్టు 2025 నెలలో టాస్క్ కేంద్రం నుండి నూతనంగా 7 విద్యా ర్థులకు ఆఫర్ లెటర్స్ వచ్చాయని అ న్నారు. పెద్దపల్లి ప్రాంతీయ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువత యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా చూపించడం జరుగుతుందని అన్నారు. టాస్క్ కోర్సుల పట్ల డిగ్రీ ,ఇంజనీరింగ్ కళాశాలలో చదివి విద్యార్థులకు అవగాహన ఉండేలా ప్రిన్సిపల్స్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. టామ్ కామ్ ద్వారా విదేశాలలో వివిధ ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నా యని, వీటిని మనం జిల్లాలో అర్హత కల్గిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. యువతకు నాణ్యమై న ఉపాధి అవకాశాలు సృష్టించేం దుకు అవసరమైన నైపుణ్య శిక్షణ కోసం నిధులు, లాజిస్టిక్స్ ఇతర సౌకర్యాల కల్పనకు జిల్లా కలెక్టరేట్ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, టాస్క్ సిబ్బంది కౌసల్య, గంగ ప్రసాద్, డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు .



## అవయవ దానం మానవత్వానికి చిరస్థాయి బహుమతి మేకల మారుతి

**రామగిరి, ప్రభాతవార్త:**




లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో బుధవారం అవయవదాన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మేకల మారుతి, క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి అవయవ దాన అంగీకార పత్రాన్ని సదాశయ ఫౌండేషన్ సెంటినరీకాలనీ ఇంచార్జ్ నూక రమేష్ కు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మనిషి జీవితంలో ఆరోగ్యం అన్నది అమూల్యం,కానీ కొంతమంది వ్యక్తులు అనారోగ్యం, ప్రమాదాలు, లేదా జన్మతః సమస్యల వలన తమ శరీరంలోని కొన్ని అవయవాలను కోల్పోతారని అన్నారు అలాంటి వారికి అవయవ మార్పిడి ఒక కొత్త జీవితాన్ని ఇచ్చే అవకాశం ఉంటుందని ,కానీ ఈ మార్పిడి కోసం దాతల అవసరం ఉంటుందని,లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటికే 8 మంది నుండి కండ్లు సేకరించి 16మంది అంధులకు చూపును అందించడం జరిగిందనీ గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మన మరణానంతరం మన అవయవాలను దానం చేస్తే, మనం ఒకరి జీవితాన్ని కాపాడినట్లే కాకుండా, వారి కుటుంబానికి కూడా కొత్త ఆశను ఇస్తామన్నారు. అవయవ దానం అనేది మానవత్వానికి ఉన్న గొప్ప బహుమతి, ఒక మనిషి మరణించిన తరువాత కూడా గుండె, కాలేయం, కిడ్నీలు, కంటి కార్నియా, ఊపిరితిత్తులు వంటి అవయవాలను దానం చేసి, పలువురికి కొత్త జీవం అందించవచ్చన్నారు. కానీమన దేశంలో అవగాహన లోపం, అపోహలు, భయాల వల్ల అవయవ దానం శాతం తక్కువగా ఉంది, కాబట్టి మనం కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజంలో అవగాహన పెంచి, ఈ పుణ్యకార్యంలో అందరినీ చేర్చాలన్నారు. మనము దానం చేయగలిగేది కేవలం అవయవాలు మాత్రమే కాదు మన ప్రేమ, మన కరుణ, మన మానవత్వం, కానీ అవయవ దానం ద్వారా మనం భౌతికంగా కూడా ఎవరికో కొత్త జీవం ఇస్తాం, మనమంతా మరణానంతరం అవయవదాతలుగా నమోదు కావడం ద్వారా ఈ ప్రపంచానికి మనం ఉన్నప్పుడు మాత్రమే కాదు, లేని తర్వాత కూడా ఉపయోగపడుదాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ మారుతి యాదవ్, పాస్ట్ ప్రెసిడెంట్ మెల్కురి శ్రీనివాస్, డైరెక్టర్ వెంకటరమణ రెడ్డి, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్, సదాశయ ఫౌండేషన్ కొండ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిడికె 2, 2ఎ గనిపై మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం


**గోదావరిఖని, ప్రభాతవార్త.**



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2, 2ఎ గనిపై జిఎం డి.లలిత్ కుమార్ ఆధ్వర్యంలో మొదటి, రెండవ బదిలీలలో మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎంతోపాటు పలువురు వక్తలు మాట్లాడారు. మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే ఈ మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశంలో వివిధ అంశాల గురించి తెలియజేస్తూ సంస్థ పురోభివృద్ధికి సాధించాల్సిన అంశాలను వివరిస్తూ, ఉత్పత్తి ఉత్పాదకత పెంచుకోవడం కొరకు గనిలో పని చేస్తున్న కోల్ కట్టర్స్, సూపర్ వైజర్ స్టాఫ్, జనరల్ అసిస్టెంట్లు, క్లెన్ మెన్స్ వివధ విభాగాల వారిగా వారు ఒక సమిష్టిగా ఏర్పడి సమాలోచనలు జరిపి వాటిని అమలు చేయుటకు సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకోవాలని, ఈ సమష్టి నిర్ణయాల వలన ఉత్పత్తి, ఉత్పదకతలు పెంచేందుకు అవకాశం లభిస్తుందని తెలిపారు. అనంతరం మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణిలోని గనులు వాటి పని తీరు గురించి వివరించారు. ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, నెలల వారిగా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించుటకు ప్రణాళికల గురించి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆర్జీ 1 ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల గురించి మాట్లాడారు. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, ఏజెంట్ 1 గ్రూప్ రమేష్, ఏరియా ఇంజనీర్ పి.రమేష్, డిజిఎం క్వాలిటి బ్రహ్మాజీ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, మేనేజర్ రమేష్ బాబు, ఎస్కే అల్లాద్దీన్, డివైఎస్సి రాజన్న, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ రంగు శ్రీను, ఫిట్ సెక్రటరీ వెంకన్న, సంక్షేమాధికారి గణేష్ తదితరులున్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ 73వ జన్మదిన వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ 73వ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మొదటగా స్థానిక గౌతమి నగర్‌లోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక జనక్ భవన్‌లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమక్షంలో పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అంతరం మొక్కలు నాటారు. అమ్మ పరివార్, మనోచైతన్యలో అన్నదాన చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలి

**సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యానికి, కుటుంబ సమైక్యతకు, సమాజానికి అపార నష్టం కలిగిస్తుందని ఉద్యోగులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ సూచించారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో బుధవారం మాదక ద్రవ్య వినియోగ వ్యతిరేక దినం సందర్భంగా జిఎం డి.లలిత్ కుమార్ జిఎం కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులచే మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణు, డిజిఎం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, ఏరియా సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి, ఆడిట్ అధికారి మోహన్ రావు, ఎఐటియుసి ప్రతినిధి పద్మ, సిఎంఓఎఐ క్రాంతి కుమార్, సీనియర్ పిఓ శ్రావణ కుమార్ తదితరులున్నారు .

## శంకరపట్నం మోడల్ స్కూల్ పీఈటీల తొలగింపు

**ప్రిన్సిపాల్, పి.జి.టిల సస్పెన్షన్ కు సిఫారసు**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

శంకరపట్నం మోడల్ స్కూల్ లో చదువుతున్న బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినందుకు శంకరపట్నం మోడల్ స్కూల్ లో పీఈటీలుగా విధులు నిర్వహిస్తున్న మోహన్, తిరుపతిలను ఉద్యోగం నుండి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు బుధవారం జారీ చేశారు. కాంట్రాక్ట్/ ఔట్సోర్సింగ్ నిబంధనల మేరకు వారిని విధుల నుండి తొలగించారు. మోడల్ స్కూల్ కు ప్రిన్సిపాల్ వి.సరిత, ఇంగ్లీష్ పి.జి.టి గా విధులు నిర్వహిస్తున్న పి.కనక లక్ష్మీలపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేసేందుకు శాఖ ఉన్నతాధికారులకు సిఫారసు చేశారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చివేత

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



తిమ్మాపూర్ స్టేజి నుంచి తిమ్మాపూర్ గ్రామంలోకి వెళ్లే బీటీ రోడ్డు గుంతలు పడి అధ్వానంగా తయారైంది నిత్యం ఈ దారి గుండా వేలాదిమంది ప్రయాణిస్తుంటారు గుంతల దారి గుండా ప్రయాణిస్తూ నిత్యం నరకం అనుభవిస్తున్నారు విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలు రాము తన సొంత ఖర్చులతో మొరం తీసుకువచ్చి గుంతలను పూడ్చివేశారు. రాముకు తిమ్మాపూర్ గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు ఆటంకంగా మారిన హోల్ సేల్ కూరగాయల మార్కెట్‌ను తరలించాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**




గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హోల్‌సేల్ మార్కెట్‌ని వెంటనే వేరే చోటికి తరలించాలని ఎంఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం కళాశాల గేట్ ముందు విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ కళాశాల మైదానంలోకి పెద్ద పెద్ద వాహనాలు రావడం వల్ల కళాశాల మైదానం పూర్తిగా దెబ్బతింటుందని అన్నారు. విద్యార్థులు నడవడానికి కూడా లేని విధంగా మైదానం దుర్భరంగా మారిపోయిందని, కేవలం హోల్ సేల్ మార్కెట్ మైదానంలో ఏర్పాటు చేయడం వల్లనే ఇలా జరిగిందన్నారు. కళాశాల తరగతి గదుల ముందునే వెహికల్స్ పార్క్ చేయడంతో విద్యార్థులు క్లాసుల సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే విచ్చలవిడిగా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, విద్యార్థులు చెడిపోయే అవకాశం ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాల మైదానం విద్యార్థుల మానసికోల్లాసానికి, క్రీడా కార్యక్రమాలను నిర్వహించడానికి తప్ప, ఇతర కార్యక్రమాలు చేయడానికి కాదని మున్సిపాలిటీ, సింగరేణి యాజమాన్యం, నాయకులు తెలుసుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా వెంటనే హోల్‌సేల్ మార్కెట్‌ను తరలించి, విద్యార్థుల ఉన్నత విద్యకు, వారి బంగారు భవిష్యత్తుకు సహకరించాలని, లేని యెడల మరిన్ని ఆందోళనలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ నాయకులు, విద్యార్థులున్నారు.

# ఓటు చోరీపై సుప్రీంకోర్టు సుమోటోగా కేసు నమోదు చేయాలి

## - రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



రాహుల్ గాంధీ ప్రదర్శించిన ఓటు చోరీ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ దేశ ప్రజాస్వామ్యానికి ఒక గంభీర హెచ్చరిక అని బుధవారం విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు తక్షణమే సుమోటోగా కేసు నమోదు చేసి దోషులను శిక్షి ంచాలని ఆయన డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ప్రజాసమక్షం చేసిన ప్రజెంటేషన్‌లో, గత ఎన్నికల్లో చోటుచేసుకున్న ఓటు మోసాలు, నకిలీ ఓటర్ల నమోదు, ఎన్నికల ప్రక్రియలో జరిగిన అవకతవకలపై వివరణాత్మక సాక్ష్యాలు ఉన్నాయని బెజ్జారపు శ్రీనివాస్ తెలిపారు. ఇది కేవలం ఒక రాజకీయ ఆరోపణ కాదు, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన నేరానికి సంబంధించిన సాక్ష ్యం అని ఆయన అన్నారు. ఎన్నికల ప్రక్రియపై నమ్మకం కోల్పోతే ప్రజాస్వామ్యం కూలి పోతుందని హెచ్చరిస్తూ, సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్‌లు కలిసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడేం దుకు అన్ని రాజకీయ పార్టీలు, పౌర సమాజం, మీడియా కలిసి పని చేయా లని శ్రీనివాస్ కోరారు.

# రవాణా చార్జీలు చెల్లించాలని మంత్రికి చెరుకు రైతులు వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వము ముత్యంపేట షుగర్ పార్టీ తెరిపిస్తామని తెలపడంతో చెరుకు పండించామని ఫ్యాక్టరీ తెరవక పోవడంతో పండిం చిన చెరుకును కామారెడ్డి షుగర్ పార్టీ తరలిస్తున్నందున రవాణాచార్జీలు ఎక్కువ కావడం చేత ప్రభుత్వము తన్నుకు 350 రూపాయల చొప్పున రవాణా చార్జీలు అందజేయాలని చెరుకు రైతులు మంత్రి శ్రీధర్ బాబుకు బుధవారం వినతిపత్రం అందజేశారుముత్యంపేటలో చెరుకు ఫ్యాక్టరీ తెరిపిస్తారనే తెలంగాణ ప్రభుత్వం హామీ ఇవ్వడంతో జగిత్యాల డివిజన్ పరిధిలోని గ్రామ రైతులు సుమారుగా 1500 ఎకరముల వరకు అధిక సంఖ్యాలో చెరుకు పండించామని ప్రస్తుతము చెరుకు పంట సుమారుగా 50,000 టన్నులు దిగుబడి వచ్చే అవకాశం ఉందని కాని ప్రస్తుత పరిస్థితిలో ఫ్యాక్టరీ తెరవడానికి సమయం పడుతున్నందున పండించిన చెరుకును గాయత్రి షుగర్స్ లిమిటెడ్ కామారెడ్డికి తరలించడానికి సన్నాహాలు చేసుకుంటు న్నామన్నారు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పరిధిలోని గ్రామములనుండి చెరుకునుకామారెడ్డి లోని గాయత్రి షుగర్స్కు తీసుకెళ్లడానికి సుమారుగా 120 నుండి 150 కిలోమీటర్లు దూరం ఉన్నందున రవాణాకు గాను టన్నుకు ఒక్కంటికి సుమారుగా రూ 650 నుండి 750 రూపాయల వరకు ఖర్చు అవుతుంది అని ముత్యంపేట ఫ్యాక్టరీ నడపక పోవడం వలన రవాణ చార్జీలు భారం రైతులపై పడుకున్నందున నష్టము చవి చూడల్సి వస్తుందని తెలంగాణ ప్రభుత్వము ముత్యంపేట ఫ్యాక్టరీ తెరిచేవరకు గాయత్రి షుగర్స్ లిమిటెడ్ కామారెడ్డి కి చెరుకు తరలించేందుకు అయ్యే రవాణా చార్జీలో ప్రతి టన్నుకు కనీసము 350 రూపాయల చొప్పున ఖర్చులను ప్రభుత్వము ద్వార ఇప్పించి చెరుకు రైతులను ఆదుకోవాలని ఐ.టి పరిశ్రమల శాఖ తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు చెరుకు రైతుల కోరారు

# మంత్రులను కలిసిన కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాకు పలు కార్యక్రమాల నిమిత్తం విచ్చేసిన మంత్రివర్యులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మరియు సంక్షేమ శాఖ మంత్రివర్యులు. అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.. బుధవారం రోజు జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజీ గెస్ట్ హౌస్ లో పూల మొక్క ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్. జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ , చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా లోని పలు అభివృద్ధి, పథకాలు మరియు పరిశ్రమల సంక్షేమ పథకాల అమలు, మరియు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా సంక్షి ంచారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జగిత్యాల డిఎస్పి రఘు చందర్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన మంత్రులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో బుధవారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సోదరుడు జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ తాటిపర్తి విజయలక్షి ్మ దేవేందర్ రెడ్డి కూతురు వినూత్న రెడ్డి, అను కేత్ రెడ్డి ల వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వడ్లూరు లక్ష ్మణ్ కుమార్, వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి రాజేశం గౌడ్, మాజీ జెడ్పి చైర్మన్ తుల ఉమా, బిజెపి జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ భోగ శ్రావణి, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు బంధువులు పుర ప్రముఖులు తదితరు పాల్గొని నూతన జంటను ఆశీర్వదించారు .

# మెట్‌పల్లి వార్త



## వర్షాల వల్ల సమస్యలు ఎదురవుతే మున్సిపల్ సిబ్బందికి తెలియజేయాలి

### -కమిషనర్ మోహన్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



వర్షాల వల్ల సమస్యలు ఎదురవుతే మున్సిపల్ సిబ్బందికి తెలియజయాలని కమిషనర్ మోహన్ తెలిపారు ఒక మార్పు అభివృద్ధికి మలుపులో భాగంగా బుధవారం మెట్పల్లి మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డులో పారిశుధ్య పనులను పర్యవేక్షి ంచి బుధవారం నుంచి భారీ వర్షాల ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన చేసరు. కమిషనర్ మోహన్ మాట్లాడుతూ 12వ వార్డులో మెయిన్ డ్రైనేజ్ పారిశుధ్య పనులను పరిశీలించడం జరిగిందని. భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని ఎక్కడైనా వర్షం నీరు ఆగి సమస్యలు ఉన్నచో మున్సిపల్ కార్యాలయానికి గాని, సంబంధిత వార్డు జవాన్ గాని తెలియజేయాలని మున్సిపల్ సిబ్బంది వచ్చి వర్షపు నీరు బయటకు పంపించే విధంగా చేస్తారని తెలిపినారు. ప్రజలు రోడ్డుపై నుంచి వెళ్లేటప్పుడు నాళాలను మరియు మాన్యువల్స్ ను గుర్తించి వెళ్లాలని తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ టీ మోహన్ శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో సుందరంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి సుందరంగా తీర్చిదిద్దారు. అదే విధంగా జాతీయ రహదారి పక్కన పెరిగిన మొక్కలను, చెట్లను తొలగించారు. దాంతో ఈ ప్రాంగణమంతా ఆకర్షణీయంగా తయారయ్యింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం చైర్మన్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి తొంటి దేవన్న, లెక్చరర్లు అంజయ్య, శ్రీకాంత్, దశరథం, సత్య శోధన్ లతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది లక్షీ ్మనారాయణ, బాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

## జల్సాలకు అలవాటుపడి చోరీలకు పాల్పడుతున్న అన్నదమ్ములు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లాలో వరుసగా జరుగుతున్న దొంగతనాల కేసులను పోలీసులు ఛేదించారు. ఈ దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి చోరీ సొత్తుతో పాటు దొంగతనాలకు ఉపయోగించిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు కరీంనగర్ సీపీ గౌష్ ఆలం తెలిపారు. ఈ మేరకు బుధవారం కమిషనరేట్ కేంద్రంలో నిందితులను మీడియా ముందు హాజరు పరిచి సిపి వివరాలు వెల్లడించారు. జిల్లాలోని మానకొండూర్, కేశవపట్నం, గంగాధర, రామడుగు మండలాల్లో గత కొన్ని రోజులుగా వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. ఈ దొంగతనాలను సవాలుగా తీసుకున్న సీపీ గౌష్ ఆలం ఆదేశాల మేరకు, ఏసీపీ ఎన్. వెంకటస్వామి పర్యవేక్షణలో మానకొండూర్ ఇన్స్పెక్టర్ సంజీవ్, సీసీఎస్ సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసును చేధించారు. నిందితులు టేకు గంగ సాయిలు, టేకు భూమయ్య సొంత అన్నదమ్ములు. కూలి పనులు చేస్తూ జల్సాలకు అలవాటుపడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడ్డారు. పగలు తాళం వేసిన ఇళ్లను గుర్తించి, రాత్రిపూట చోరీలకు పాల్పడుతుంటారు. నిందితులు తమ ద్విచక్ర వాహనం పై కరీంనగర్ జిల్లాలోని పలు గ్రామాల్లో దొంగతనాలు చేసినట్లు విచారణలో అంగీకరించారు. రామడుగు పీఎస్ పరిధిలో 5 గ్రాముల బంగారం, 40 గ్రాముల వెండి, ..20,000 నగదు చోరీ చేశారు. కేశవపట్నం పీఎస్ పరిధిలో 10 గ్రాముల బంగారం, 30 తులాల వెండి, 10 పట్టు చీరలు, ..40,000 నగదు చోరీ చేశారు. మానకొండూర్ పీఎస్ పరిధిలో రెండు కేసులలో 25 గ్రాముల బంగారం, 1000 గ్రాముల వెండి, ..30,000 నగదు చోరీ చేశారు. గంగాధర పీఎస్ పరిధిలో (రెండు కేసులలో..2 లక్షలు, రెండు బియ్యం సంచులు, ఇత్తడి పాత్రలు, 5 గ్రాముల బంగారు కమ్మలు చోరీ చేశారు. దొంగిలించిన బంగారాన్ని నిందితులు ఉప్పుల వేణు సహాయంతో నిర్మల్‌లోని భార్త ఎక్నాత్ శేల్కే అనే వ్యక్తికి అమ్ముతుండేవారు. పోలీసులు భార్త ఎక్నాత్ శేల్కేను కూడా అరెస్ట్ చేశారు. ఇతను బంగారు నగలు దుకాణంనడుపుతూ దొంగిలించిన ఆభరణాలను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నట్లు విచారణలో గుర్తించారు. పట్టుబడిన నిందితులను కోర్ట్ లో హాజరు పరుస్తామని తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన ఏసీపీ వెంకటస్వామి, సీసీఎస్ ఏసిపి నరసింహులు, మానకొండూర్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్, సీఐ ప్రకాష్, ఎస్.ఐ స్వాతి, పీసీలు హేమసుందర్, బి. శ్రీనివాస్, రాజశేఖర్, శేఖర్‌లను సీపీ గౌష్ ఆలం అభినందించారు.



## వ్యాపారంలో రాణించాలి.. స్వయం సమృద్ధి సాధించాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు వ్యాపారంలో రాణించి, స్వయం సమృద్ధి సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షి ంచారు. ఇందిరా మహిళా కింద గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో శ్రీ మణికంఠ గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు మరియు విత్తనాల దుకాణాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ లక్ష ్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్,



కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించినట్లు వెల్లడించారు

## డ్రగ్స్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

పట్టణంలోని సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినుల చేత మాధక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు . కళాశాల ప్రిన్సిపాల్ వనజా కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సిరిసిల్ల పోలీస్ స్టేషన్ కు చెందిన యాంటీ డ్రగ్స్ వారియర్ పోలీస్ కానిస్టేబుల్ వెంకటరమణ హాజరయ్యారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే కష్ట నష్టాల గురించి విద్యార్థినులకు వివరించారు సోషల్ మీడియా , సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, సమాజంలో డ్రగ్స్ కు సంబంధించిన విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు




. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మడుపు నవీన్ రెడ్డి, కళాశాల లెక్చరర్స్ మురళీ, సీతారాము, సునీత, శ్రీనివాస్, ఆఫ్రోజ్ సుల్తానా, ప్రవీణ్ కుమార్, జబిఉల్లా, గంగరాజు, సునీత, కృష్ణవేణి, షాహిదా విద్యార్థినులు పాల్గొన్నారు

## యువత ఏటీసీ సెంటర్లు సద్వినియోగం చేసుకోవాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

యువత ఏటీసీ సెంటర్లు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ఏటీసీ సెంటర్లో అడ్మిషన్ల ప్రక్రియ పోస్టర్లు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. 202526/27 విద్యా సంవత్సరానికి ఐ.టి.ఐ లలో అడ్మిషన్ కొరకు గడువు ఈ నెల 6 వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఉందని తెలిపారు. అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికేట్ లను (పదో తరగతి, కుల ధృవీకరణ, స్థానిక (లోకల్) స్టడీ (కనీసం 6 తరగతులు తెలంగాణలో చదివి ఉంటే వారిని స్థానిక అభ్యర్థులుగా పరిగణిస్తారని వివరించారు. తీసేని ఆన్లైన్లో మీ పాసుపోర్ట్ సైజ్ ఫోటోతో సహా స్కాన్



చేసి అప్ లోడ్ చేసుకోవాలని సూచించారు. వెబ్ సైట్ నందు , మీ మొబైల్ నెంబర్ తో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు .

## ప్రతి మహిళా సంఘములో సభ్యులుగా చేరాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

ఇందిరా మహిళా శక్తి మిషన్ 2025 లో భాగంగా కొత్త సంఘాలు, 60 ఏళ్ల పై బడిన వృద్దులు, వికలాంగులు, కిశోర బాలికలతో నూతన సంఘాల ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఏపిఎం లతా మంగేశ్వరి పేర్కొన్నారు. వివోఏ లు మరియు గ్రామ సంఘం పాలక వర్గ సభ్యులకు మండల సమాఖ్య కార్యాలయంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో సర్వే చేసి 60 సంవత్సరాలు పైబడిన వృద్ధుల వివరాలు, 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసుగల సంఘాల్లో లేని మహిళల వివరాలు నమోదు చేయాలన్నారు. సదరం సర్టిఫికెట్ కలిగి సంఘంలో లేని వికలాంగుల వివరాలు గుర్తించి ఆగస్టు 30 తేదీలోగా సమీప బ్యాంకులలో పొదుపు సంఘం ఖాతాలు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, సీసీలు రామచంద్రారెడ్డి, రామచంద్రం, రాజేశ్వరి, మండల సమాఖ్య కార్యదర్శి మమత, కోశాధికారి సరస్వతి, గ్రామ సంఘం సభ్యులు వివోఏలు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులకు ఆందోళన వద్దు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండల రైతులు యూరియ బస్తాల కోసం ఆందోళన చెందవద్దని మాజీ ఎంపిపి రమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇల్లంతకుంట సహకార సంఘములో, ఫెర్టీ లైజర్ షాపులలో యూరియా బస్తాలను అందుబాటులో కి తెస్తున్నామన్నారు. మొత్తం ఈ ఖరీఫ్ 32 వందల మెట్రిక్ టన్నులు అవసరముండగా, ఈ సీజన్ ఇప్పటి వరకు 2 వేల మెట్రీక్ టన్నుల యూరియారైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. ఈనెల చివరికల్లా రైతులకు 800 మెట్రీక్ టన్నుల యూరియ సరఫరా కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ నెలలో 4 వందల మెట్రిక్ టన్నుల యూరియ రైతులకు అందించామన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ నిరంతరం రైతుల కోసం పనిచేస్తున్నారని గుర్తు చేశారు. దయ చేసి ప్రతిపక్షాలు చేసే కుట్రలో రైతులు భాగస్వాములు కావద్దని కోరారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఇంటింటికి జెండా కార్యక్రమం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండల కేంద్రములో బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచర్ల రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జెండాతో ఈ స్వతంత్ర దినోత్సవాన్ని స్వాగతించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా మండల కన్వీనర్ పున్ని సంపత్, కో కన్వీనర్ లు మామిడి హరీష్, పినికాసి అనిల్, లంకోజు చంద్రం, నాగ సముద్రాల సంతోష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తిని సాయి గౌడ్, రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్ , కొలనూరు ముత్తక్క, రొండ్ల మధుసూదన్, అసెంబ్లీ కోకన్వీనర్ బత్తిని స్వామి, చింతలపల్లి తిరుపతిరెడ్డి, ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి, దూది సుధీర్, వెంకటేష్, రాకేష్, తుమ్మనపల్లి కమలాకర్ రావు, బుట్టి మోహన్ , భార్గవ్ రెడ్డి మారవేణి రాజు శ్రీశైలం, పయ్యావుల బాలయ్య , గాదె మధుసూదన్, పలుమార రవి, సుధగోని శ్రీకాంత్, గైని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు జన్మాష్టమి వేడుకలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ, కాకతీయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ అనంతనగర్ లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. కోలాహళంగా ఉట్టి కొట్టే ప్రక్రియ ఆద్యంతం ఉత్సాహబరితంగా విద్యార్థులచే నిర్వహించారు . ఈ కార్యక్రమం లో డైరెక్టర్ గుగ్గిళ్ల శైలజ, కరస్పాండంట్ గుగ్గిళ్ల జగన్ గౌడ్ ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు






## కూలి డబ్బులు చెల్లించాలని ఏపీఓకు వినతి

*గంభీరావుపేట,ప్రభాతవార్త:*



ఉపాధి హామీకి సంబంధించిన కూలీ డబ్బులు చెల్లించాలని కోరుతూ గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన పలువురు ఉపాధి హామీ కూలీలు బుధవారం ఏపీఓ అరుణకు వినతిపత్రం అందజేశారు. గత మూడు నెలల నుండి ఉపాధి హామీ డబ్బులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలి డబ్బులపైనే ఆధారపడి జీవనాధారం కొనసాగిస్తుండి డబ్బులు చెల్లించనిది ఎలా బ్రతికేదని ఆవేద చెందారు. కూలీలకు డబ్బులు చెల్లించాలని వినతిపత్రంలో కోరారు. అధికారులు తక్షణం స్పందించి కూలీలకు రావలసిన డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ వార్డు సభ్యులు బండ రమేష్ ఉపాధి హామీ కూలీలు శివంది మల్లయ్య, శేరి పెల్లి నర్సింలు, స్వామి, రాజయ్య, రాములు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై బెల్టుల పంపిణీ

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండలం నాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు బుధవారము టై బెల్టులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు బాలయ్య అధ్యక్షతన టై బెల్టుల దాతయిన స్థానిక యువకుడు నామాపూర్ విఘ్నేష్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విఘ్నేష్ స్థానికంగా అందుబాటులో ఉండి ప్రతి ఏట స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఇలాంటి అనేకమంది దాతలు స్వచ్ఛందంగా కల్పిస్తున్న సౌకర్యాలు వినియోగించుకుంటూ విద్యార్థులు క్రమశిక్షణతో శ్రద్ధగా బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం స్థానిక యువకులు రంగు మహేష్, రంగు రవిచందర్ లతోపాటు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



సిరిసిల్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం హర్ ఘర్ తిరంగ్ ర్యాలీని జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రధాని మోడీ పిలుపుమేరకు హర్ గర్ తిరంగ్ ర్యాలీని పట్టణంలోని నేతన్న చౌక్ నుండి అంబేద్కర్ , గాంధీ చౌక్ వరకు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడం , చైతన్య పరచడం కోసం హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క ఇంటిపై జెండా ఎగరవేయాలని, ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచిపోయేలా హర్ ఘర్ తిరంగ్ అన్నారు. ఆపరేషన్ సింధూరతో శత్రు దేశాలతోని భారతదేశాన్ని కాపాడడంలో ముందున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, ఆడెపు రవీందర్, రాజిరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు చిన్ననాటి నుండి క్రమశిక్షణ కలిగి ఉండాలి

◆కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

◆జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





విద్యార్థులు చిన్ననాటి నుండే క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని చెడు మార్గాల వైపు వెళ్ళవద్దని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నాశ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభమై ఐదు సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఐదో వార్షికోత్సవ సందర్భంగా జగిత్యాల జిల్లాలోని జిల్లా అధికారుల సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ,.అధికారుల సమక్షంలో ఉద్యోగులు మరియు.విద్యార్థులు అందరూ కలసి మాదకద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత, జిల్లా విద్యాధికారి రాము అలాగే అదనపు మానసిక వైద్యనిపులు డాక్టర్ సాకేత్ రెడ్డి జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ నరేష్ ఇతర జిల్లా అధికారులు మరియు పోలీస్ పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రుల మాటలు విని ఉన్నత విద్యావంతులు కావాలని పేర్కొన్నారు.చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా మంచి విద్యను అభ్యసించి మంచి అలవాట్లను పాటించి ఉన్నత శిఖరాలకు చేరి భారతీయ దేశ భారతదేశ కీర్తిని రెపరెపలాడించడానికి కృషి చేయాలని కోరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మానసిక నిపుణులు డాక్టర్ సాకేత్ రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం వల్ల దుష్ప్రభావాల గురించి వివరించారు, చివరగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి దేశాన్ని ప్రేమించాలని ఎలాంటి దురలవాట్లకు లోన్ కాకుండా ఉండాలని ముఖ్యంగా గంజాయి ఇతర మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని అవి అలవాటు చేసుకోకుండా, ఎవరైనా తోటి విద్యార్థులు లేదా ఎవరైనా పరిసర ప్రాంతాల్లో మీ చుట్టుపక్కల అలాంటి వారిని గమనిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 14446 కు సంప్రదించాలని వారు కోరి ఉన్నారు.

# విప్లవ యోధుడు సర్వాయి పాపన్న గౌడ్

## -మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విప్లవ యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి చౌరస్తా వద్ద నూతనంగా బుధవారం ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూజగిత్యాల జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ఏర్పాటు చేయడం అభినందించ విషయం సర్వాయి పాపన్న ఒక గీత కార్మికుడని కాకుండా ప్రతి తెలంగాణ బిడ్డకు ఆదర్శనీయుడువిప్లవ యోధుడు ఒక విధంగా విప్లవానికి నాంది పలికి ఆనాటి రాచరిక పాలన లోపట గోల్కొండ కోటపై జెండా ఎగరవేయడం వారి యొక్క కాంక్ష తన మదిలో మెదలడం కూడా తాడిత పీడిత వర్గాలకు కాకుండా సామాజికంగా వెనుకబడిన వర్గాల అందరికీ కూడా విప్లవ నాయకుడు సర్దార్ పాపన్న గౌడ్ గౌడ సామాజిక వర్గం అందరినీ నా కుటుంబ సభ్యులుగా బావిస్త అన్నారు.గీత కార్మికుల అభ్యున్నతికి నా వంతు కృషి చేస్తానాతో అయినదే చెప్తా కొందరిల ఏది పడితే అది హామీ ఇవ్వనుగతంలో వైస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేతే కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించినట్టు గీత కార్మికుల కూడా పింఛన్ సౌకర్యం కల్పించడంలో సఫలీకృతం చెందానుదున్నేవాడిదే భూమి గంగపుత్రులకు చెరువులపై హక్కు గీత కార్మికులకు చెట్టుపై హక్కు ప్రవేశపెట్టింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంగీతా కార్మికులకు పింఛన్ అందజేసింది కాంగ్రెస్ ప్రభుత్వంఆనాడు ఎక్సైజ్ మంత్రిగా ఎమ్మెల్యేగా ఈత వనాలను ఏర్పాటు చేయడం జరిగింది కానీ ఆ వనాలను కాపాడుకునే బాధ్యత మీపై ఉంది అని గౌడ సోదరులకు సూచించారుబీసీ కార్పొరేషన్ నుండి రుణం పొంది స్థల సేకరణ చేసే అవకాశం ఉంది అన్నారుఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గీత కార్మికులకు అండగా నిలుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు డాక్టర్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ తిరుపతి గౌడ్ మంద మల్లేశం గౌడ్ రఘువీర్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్ ,బంద శంకర్, కళ్ల పెల్లి దుర్గయ్య తదితరు పాల్గొన్నారు

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలను అప్రమత్తం చేయాలి

## సమావేశంలో ఎంపీడీవో స్వరూప

కొడిమ్యాల, ప్రభాతవార్త:



రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు రాబోవు నాలుగు రోజులలో జగిత్యాల జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముం దస్తు చర్యలలో భాగంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో స్వరూప ఆధ్వర్యంలో బుధవారం రోజున పోలీస్, రెవెన్యూ, ఆరోగ్య శాఖలతో సమావేశం నిర్వహించారు. భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలు, జలమయమయ్యే ప్రాంతాలను గుర్తించి పోలీస్, రెవెన్యూ శాఖల సహకారంతో బారికేడ్లు ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఆ ప్రాంతాల్లోని ప్రజలు ప్రయాణాలు చేయకుండా అప్రమత్తంగా ఉండి ఇంటి వద్ద ఉండే విధంగా వారికి సూచించాలని అన్నారు. మండలంలోని గ్రామాలలో వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ఆరోగ్యశాఖ సహాయంతో జ్వర సర్వే చేయాలని ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలకు సూచించారు. గ్రామాలలో డ్రైనేజ్ లు శుభ్రం చేయాలని, నీరు ఆగి ఉన్నచోట నీటిని తొలగించడానికి చర్యలు తీసుకోవాలని, దోమల నివారణకై ఫాగింగ్ చేయాలని సూచించారు. నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ క్రమం తప్పకుండా బ్లీచింగ్ చేయాలని అన్నారు. ఆయా గ్రామాలలో ప్రసవానికి సిద్ధంగా ఉన్న వారిని గుర్తించి సురక్షి త ప్రాంతాలకు తరలించాలని, కూలిపోయే దశలో ఉన్న ఇండ్లను గుర్తించి ఆయా కుటుంబ సభ్యులను సురక్షి త ప్రాంతాలకు లేదా ప్రభుత్వ పాఠశాలలో వసతి ఏర్పాటు చేయాలని మండలంలోని గ్రామస్థాయి అన్ని శాఖల సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో కిరణ్ కుమార్, ఎస్సై సందీప్, ఎంపిఓ, మెడికల్ ఆఫీసర్, ఏఎస్ఓలు పాల్గొన్నారు.

# రవణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు

## స్వాగతం పలికిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో పలు శుభ కార్యక్రమాలకు బుధవారం విచ్చేసిన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌ని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,పట్టణ ముఖ్య నాయకులు కలిసి మొక్కను అందజేసి స్వాగతం పలికారు.





# జగిత్యాల వార్త

# చర్చి అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేకి వినతి పత్రం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ ధర్మారంలో ఉన్న యేసుక్రీస్తు ప్రార్థన మందిర అభివృద్ధికి సహకరించాలని బుధవారం రోజున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలసిన పాస్టర్ సంఘసభ్యులు మాజీ ఎంపీటీసీ గిద్దే శంకర్ మాజీ ఉప సర్పంచ్ ధనేశ్వర్ రావులు చర్చి అభివృద్ధి పునః నిర్మాణం ప్రహరీ గోడ నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ చర్చి అభివృద్ధికి సహాయ సహాయకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు గతంలో పలు చర్చిలకు నిధులు మంజూరు చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు

# తెలంగాణ రాష్ట్రంలో

# తెలంగాణ తల్లికి ఘోర అవమానం

## -జిల్లా కన్వీనర్ బంగారు దీపక డిమాండ్

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సర్కిల్ వద్ద గత ప్రభుత్వం ప్రతిష్ఠించిన తెలంగాణ తల్లి విగ్రహం చుట్టూ నిత్యం వేలాదిమంది జగిత్యాల జిల్లా కేంద్రానికి వస్తూ ఉంటారు పోతూ ఉంటారు అలాంటి స్థానంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి కుడి చేయి అనివర్య కారణాలవల్ల విరిగిపోవడం జరిగింది. ఆ సంఘటన జరిగి సంవత్సరాలు గడిచిన ఇంతవరకు స్థానిక మున్సిపల్ అధికారులు కండ్లకు గంతాలు కట్టుకొని ఏ మాత్రం పట్టించుకోకుండా ఉండడం నిజంగానే తెలంగాణ తల్లికి తెలంగాణ రాష్ట్రం లోనే ఘోర అవమానంగా భావించాల్సి ఉంది కాబట్టి వెంటనే స్థానిక ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులు స్పందించి విగ్రహానికి మరమ్మతులు చేయాల్సిందిగా అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ డిమాండ్ చేశారు..నిరక్ష ్యల్ల వహిస్తే జిల్లాలోని అన్ని అంబేద్కర్ సంఘం ప్రజా సంఘాలు సంప్రదించి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని చెప్పడం జరిగింది.

# మండల కార్యాలయంలో నాలుగో

# విడత సోషల్ రాడిట్ ప్రజావేదిక నిర్వహణ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల రూరల్ మండలంలో బుధవారం రోజున మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం లో భాగంగా నాలుగో విడత సోషల్ రాడిట్ ప్రజా వేదిక నిర్వహించారు ఇందులో భాగంగా జగిత్యాల రూరల్ మండలంలో 2024 ఏప్రిల్ 1 నుండి 2025 మార్చ్ 31 వరకు మండలంలో జరిగిన పనులపై తనిఖీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్ అడిషనల్ డి ఆర్ డి ఓ మదన్ మోహన్ ఎంపీడీవో రమాదేవి అమ్బుడస్మేన్ కృష్ణారెడ్డి ఏవివో దేవేందర్ రెడ్డి ఎంపీఓ రవిబాబు ఎస్ఆర్పి తిరుపతి మరియు డిఆర్పీలు ఎజిఎస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది



కరీంనగర్ వార్త

# విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు బుధవారం బోధన : కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

ప్రభుత్వపాఠశాలల్లో బుధవారం బోధన కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కఠినమైన అంశాలు, పాఠాలు నేర్పించి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తున్నామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కొత్తపల్లి మండలం ఎలగందుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "బుధవారం బోధన" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. పదవతరగతి విద్యార్థులు బుధవారం బోధనలో నేర్చుకుంటున్న అంశాలను పరిశీలించారు. ఆంగ్ల పాఠం నేర్చుకుంటుండగా ఇంగ్లీష్ పదాలను వారితో బోర్డుపై రాయించారు. ఇంగ్లీష్ పదాలను సులభంగా రాయడానికి మెళకువలు నేర్పించారు. అన్ని పాఠశాలల్లోని అన్ని తరగతుల్లో బుధవారం బోధన పకడ్బందీగా అమలు చేయాలని విద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు కఠినమైన సబ్జెక్టులను నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా



ఇంగ్లీష్ సమర్థవంతంగా నేర్చుకోవడానికి చక్కటి వేదిక అని తెలిపారు.ప్రతిబుధవారం ప్రతి తరగతిలో ఒకగంటపాటు బుధవారం బోధన జరగాలన్నారు.నేర్చుకున్న అంశాలను రాయించాలని అన్నారు. బుధవారం బోధన రోజు విద్యార్థులు నూరు శాతం హాజరయ్యేలా చూడాలన్నారు. అనంతరం పాఠశాలలోని తరగతిగదులు,వంటగది,విటమిన్ గార్డెన్ పరిశీలించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్‌రెడ్డి, మండల విద్యాధికారి ఆనందం,ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.



**పల్లె దవాఖాన సందర్శన:**

కొత్తపెల్లి మండలం ఎలగందుల"పల్లెదవాఖాన"ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు, ఆరోగ్య మహిళ వైద్య పరీక్షల రిజిస్టర్ ను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. నూరు శాతం మందికి ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించాలనిఆదేశించారు.కలెక్టర్‌వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా ఉన్నారు.

## సియస్ఐఆర్ వన్డే సైంటిస్ట్ గా పారమిత విద్యార్థులు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు నగుబోతు హర్షనందన్ (10 తరగతి), పసడ్ల హార్దిక్(9వ తరగతి) జాతీయ స్థాయిలో కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ నిర్వహించిన పోటీ పరీక్షలో అర్హత సంపాదించి హైదరాబాద్ లోని సియస్ఐఆర్ కేంద్రాలలో ఒకరోజు శాస్త్రవేత్తగా ఆహ్వానించబడ్డారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరంకుశం గోపికృష్ణ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఇటీవల హైదరాబాద్ లోని సియస్ఐఆర్ కేంద్రాలైన సిసియంబి,ఐఐసిటి సంస్థలను సందర్శించి అక్కడ జరుగుతున్న వినూత్న మైన ప్రయోగాలను పరిశీలించి విద్యార్థి దశ నుంచి పరిశోధనా పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నట్లు తెలిపారు.పాఠశాల చైర్మన్ డా ఇ. ప్రసాద రావు, డైరెక్టర్స్ ప్రసూన,అనూకర్‌రావు,రశ్మిత, వినోద్ రావు,రమణ, వి.యు.యం. ప్రసాద్, హన్మంత రావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము ప్రత్యేకంగా విద్యార్థులను అభినందించారు.

## భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసిన సిపి గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాత వార్త:



కొత్తపల్లిలోని భరోసా కేంద్రాన్ని సిపి గౌస్ ఆలం బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ పోలీస్ శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో గత డిసెంబర్ నెలలో ప్రారంభమైన ఈ కేంద్రం పనితీరును, బాధితులకు అందిస్తున్న సేవలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కేంద్రంలోని సిబ్బందితో మాట్లాడి, రికార్డులను పరిశీలించి, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు భరోసా కేంద్రంలో అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కేసుల వివరాలను పరిశీలించిన ఆయన, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని, బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లైంగిక వేధింపులకు గురైన మహిళలు, అసభ్యకరమైన లైంగిక ప్రవర్తనకు లోనైన పిల్లలకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమిషనరేట్లు, జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. బాధితులకు సేవలందించడంలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాలనిస్తోందని, లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలోఇన్‌స్పెక్టర్ శ్రీలత, భరోసా కేంద్రం సిబ్బంది సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్విన్ ట్రీలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ఆర్విన్ పాఠశాలలో ముందస్తు వేడుకలు ప్రీ ప్రైమరీ చిన్నారులతో బుధవారం నిర్వహించారు.కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బి. రమణ రావు దీపారాధనతో ప్రారంభించగా వేదిక అంతా చిన్ని చిన్ని చిన్నారి కృష్ణులు, గోపికలు, రాధా కృష్ణులు, బలరాముల వేషధారణతో పండగ వాతావరణం తలపించింది. చిన్నారులు చేసిన నృత్య గీతాలతో కార్యక్రమం అంతా కృష్ణమయంగా ఆకట్టుకుంది. పాఠశాల చైర్మన్ రమణ రావు మాట్లాడుతూ చిన్నారులను ఎంతో ఉత్సాహంగా వివిధ వేషధారణలతో ఓపికగా పంపించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమాన్ని రూపొందించిన ఉపాధ్యాయులకు, అభినందనలు తెలియజేశారు.

## నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటయిన గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే గొల్లపల్లి గ్రామానికి 20 లక్షల వ్యయంతో ఈ పంచాయతీ భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో నూతన గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేశారు. ఈ మండలానికి చెందిన 52 మందికి 17వ విడుతలో 52 మందికి 13,42,500 రూపాయలు, 18వ విడుతలో 57 మందికి 15,38,000 రూపాయలు సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయం మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. కృష్ణప్రసాద్, ఎంపీ ఓ ప్రభాకర్ పీసీసీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ కోరం రాజిరెడ్డి, మాజీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సిహెచ్ పద్మ, నాయకులు, బండారి తిరుపతి, ఎగ్గని రమేశ్, ఖాజామొహినుద్దీన్, బి.శ్రీనివాస్ రెడ్డి, గొట్టె మధు, కనకం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## హరిత స్వాగత తోరణ కనువిందు

చిగురుమామిడి, ప్రభాతవార్త:



చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామ శివారులో హుస్నాబాద్ వెళ్లే ప్రధాన రహదారిపై దట్టమైన చెట్లు పెరిగి పచ్చదనం కాస్త ప్రకృతి స్వాగత తోరణంగా బాటసారులను, వాహన దారులను, హరితహారం ప్రియులకు ఆహ్లాదాన్నిస్తు స్వాగతం పలుకుతుంది.ఫంక్షన్ లో స్వాగత తోరణాలను మరిపించే విధమైన చెట్లు గుబురుగా అల్లుకొని రోడ్డుకు ఇరువైపుల స్వాగత తోరణాలను తలపిస్తున్న ఈ దృశ్యాన్ని చూడటానికి రెండు కళ్ళు సరిపోవడం లేదని వాహనదారులు అంటున్నారు.ఈ దృశ్యాన్ని ప్రత్యక్షంగా చూస్తేనే, ప్రకృతి అందాలను వీక్షిస్తేనే తనివి తీరుతుందని వృక్ష ప్రియులు అంటున్నారు. ఇంకెందుకు ఆలస్యం ప్రకృతి అందాలను చూసొద్దాంరండి.

## నానో యూరియా వినియోగంపై అవగాహన కల్పించాలి

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



నానో యూరియా (లిక్విడ్ యురియా) వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కొత్తపల్లి మండలం లోని డిసిఎంఎస్ చింతకుంట ఫర్టిలైజర్ దుకాణాన్ని, గోదామును కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఎరువుల సరఫరా, యూరియా అమ్మకం, నిల్వలు తనిఖీ చేశారు. ఎరువుల నిల్వ చేసిన గోదామును సందర్శించి ఎరువుల నిల్వ చేసే పద్ధతి, స్టోరేజ్ విధానం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని ఎరువుల వ్యాపారస్తులు విధిగా తార్పలిన్ షీటు వేసి దానిపై వరి ఉన్కను వేసి ఎరువులను నిల్వ చేయాలని సూచించారు. యూరియా బదులుగా అందుబాటులో ఉండే అమ్మోనియా సల్ఫేట్ లాంటి నత్రజని ఎరువులను వాడుకోవాలని సూచించారు. నానో యూరియా, నానో డీఏపీ వాడకం వల్ల అధిక మొత్తంలో నత్రజని, భాస్వరం మొక్కకు త్వరగా లభించి అధిక దిగుబడి వస్తుందన్నారు. ఈ విషయాల పట్ల రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నానో యూరియాపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయవలసిందిగా జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. గడ్డి మందు పారాక్వాట్ నిల్వలు, వాడకంపై డీలరు రైతు వారీగా రిజిస్టర్ లో నమోదు చేయవలసిందిగా ఆదేశించారు. క్లస్టర్ ఏఈఓ ద్వారా అనుమతి పొందిన తర్వాతనే పారాక్వాట్ గడ్డి మందును విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జే.భాగ్యలక్ష్మి, సహాయ వ్యవసాయ సంచాలకుడు కె.రణధీర్ కుమార్, కొత్తపల్లి మండల వ్యవసాయ అధికారి ఎం. కృష్ణ, చింతకుంట ఆదర్శ ఎఫ్.పీ.వో చైర్మన్ ఎన్.శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆశయాలకు కృషి చేయండి

-- కిట్స్ చైర్మన్ వొడితల సతీష్ కుమార్

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** తల్లిదండ్రుల ఆశయాలకు కృషి చేయండని విద్యార్థులకు కిట్స్ చైర్మన్, మాజీ శాసనసభ సభ్యులు వొడితల సతీష్ కుమార్ సూచించారు.




కమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ సింగాపూర్ లో ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ అధ్యక్షతన సమావేశ మందిరం లో ఈ విద్యా సంవత్సరము 2025-26 లో చేరిన విద్యార్థులకు తల్లిదండ్రులకు ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తగా కళాశాల సెక్రటరి, మాజీ శాసనసభ సభ్యులు వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ.... కళ శాలలో చేరినందుకు విద్యార్థులు తమ ఆశయాన్ని పూర్తి చేసుకున్నందుకు తల్లి దండ్రులను, విద్యార్థులను అభినందించారు. 10వ తరగతి ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ లాగా కాకుండా ఇంజనీరింగ్ విద్యలో విద్యార్థికి ఎక్కువ స్వేచ్ఛ ఉంటుందని, సమాజానికి, విద్యార్థికి ఒక సంబంధం ఏర్పడుతుందని తెలిపారు. సమాజంలో ఉన్న సమస్యలను విద్యార్థులు సాంకేతిక పరంగా పరిష్కరించేందుకు గొప్ప అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టేందుకు నిరంతరము పరిశీలిస్తూ ఉండాలని, కళాశాలలో విద్యార్థుల యొక్క పురోగతి ఏ విధంగా ఉందని తెలుసుకొనుటకు అధ్యాపకులను సంప్రదించాలని, ముఖ్యంగా ప్రతి పది మంది విద్యార్థులకు ఒక కౌన్సిలర్ అధ్యాపకుడు ఉంటాడని, అతని వద్ద విద్యార్థికి సంబంధించిన సమాచారం మొత్తం ఉంటుందని అన్నారు. విద్యార్థి నాలుగు సంవత్సరములు శ్రద్ధగా చదివినచో అతని యొక్క వంద సంవత్సరాల జీవితం సుఖవంతంగా ఉంటుందని, అందువలన విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు తగిన విధంగా నడుచుకోవాలని, తల్లిదండ్రులతో సమావేశం ఏర్పరిచినప్పుడు తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. ఇంజనీరింగ్ పూర్తయిన తర్వాత విద్యార్థి ఏమి చేయదలుచుకున్నాడో అనే ఒక లక్ష్యాన్ని ముందుగా నిర్ధారించుకోవాలని అన్నారు. మన ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు వివిధ దేశాలలో వివిధ స్థాయిలో పనిచేస్తున్నారని, మన దేశంలో ప్రభుత్వంగా ప్రైవేటు సంస్థలలో ఉన్నత పదవులలో ఉన్నారని అన్నారు. విద్యార్థుల లక్ష్యాలకు అనుగుణంగా ఈ రోజు నుంచే చదవటం అలవాటు చేసుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు ముఖ్యంగా పిల్లలకు ఖరీదైన మొబైల్ ఫోన్లు కొనివ్వరాదని, మొబైల్ ఫోను చదువు కోసం ఉపయోగించాలని ఉద్బోధించారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ప్రయత్నంలో ఎలాంటి లోపం ఉండరాదని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ విద్యార్థులు, తల్లిదండ్రులను ఉద్దేశించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ కళాశాల యొక్క నియమ, నిబంధనలను, కళాశాలలో ఉన్న వివిధ ప్రయోగశాలలు, లైబ్రరీ, స్పోర్ట్స్ కాంప్లెక్స్ గురించి వివరించారు. కళాశాల స్వయం ప్రతిపత్తిని పొందిందని, నాక్ నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిలింగ్ వారిచే ఏ ప్లస్ ప్లస్ గుర్తింపు పొందిందని, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ విభాగాల కు ఎన్బీఏ నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్ గుర్తింపు పొందినవని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాజేశ్వర రావు, ఉపాధి శిక్షణ అధికారిని డాక్టర్ కే. విజయలక్ష్మి, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి, కళాశాల ఎన్సిసి అధికారి డాక్టర్ కే. రవీంద్ర బాబు, డీన్ అకాడమిక్ డాక్టర్ జి. మల్లయ్య, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ విభాగాధిపతి డాక్టర్ కె. ప్రవీణ్ కుమార్ రావు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ యోగేష్ పుండలిక్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ బి. రమేష్, సివిల్ ఇంజనీరింగ్ అధిపతి డాక్టర్ అనిల్, మెకానికల్ ఇంజనీరింగ్ అధిపతి, డీన్ ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ డాక్టర్ ఎం.వి. సతీష్ కుమార్, కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎన్. శశికళ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. ఇంద్రనీల్, స్పోర్ట్స్ డైరెక్టర్ వి. శ్రీనివాస రావు, కళాశాల నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్ఎస్ఎస్ అధికారులు, డాక్టర్ వీర్య నాయక్, డాక్టర్ ఏ. జాన్సన్ పాల్గొన్నారు.




## వాతావరణంలో మార్పులు, చెత్త సేకరణపై విద్యార్థులకు పోటీలు

-- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్



**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:** రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు జూన్ 2వ తేది నుండి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని అందులో భాగంగానే బుధవారం పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ లో విద్యార్థులకు వాతావరణంలో వచ్చే మార్పులు, చెత్త సేకరణపై విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించగా, ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ విద్యార్థులు మీ తల్లిదండ్రులకు చెత్త సేకరణలో తడి, పొడి చెత్తను వేరుగా చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని ఆయన తెలిపారు. ప్రతి ఇంటికి చెత్త టబ్బులు అందించామని, చెత్తను వేరు చేయాలన్నారు. చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు విధిగా చెత్తను వేరు చేయాలని అయన విద్యార్థులకు వివరించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బ్యాగ్ లు అందించగా, డ్రాయింగ్ పోటీలలో పాల్గొన్న వారందరికి పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది ఈఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

***జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:***

జమ్మికుంట పట్టణంలో బుధవారం బిజెపి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశ సార్వభౌమత్వం, ఆత్మగౌరవానికి ప్రతీక మన మువ్వన్నెల జెండా అని అన్నారు. దేశ భక్తికి, సమగ్రతకు, జాతీయ భావానికి, ఐక్యతకు కూడా ప్రతిబింబం ఈ మూడు రంగుల జెండా అని, దేశ ప్రజలందరిని ఒక తాటిపైకి తెచ్చేందుకు త్రివర్ణ పతాకాన్ని మించిన సాధనం ఏముంటుందని, అందుకే మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత మూడు సంవత్సరాలు కిందట 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా పేరిట దేశంలోని ప్రతి పౌరుడు తమ ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేసి దేశ భక్తిని చాటాలని



ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా బుధవారం తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, నాయకులు రాజేష్ ఠాకూర్, గూడూరి శ్రీనివాస్ రెడ్డి, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ బాధితునికి అందజేసిన సిఐ రామకృష్ణ గౌడ్

***జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:***

జమ్మికుంట పట్టణానికి చెందిన సాదిక్ అలీ అనే వ్యక్తి జమ్మికుంట పట్టణంలో మొబైల్స్ ఫోన్ ను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో సిఐ రామకృష్ణ గౌడ్ ని సంప్రదించగా వారి యొక్క ఫోన్ ఐఎంఈఐ నంబర్ తో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వారి యొక్క మొబైల్ ని పట్టుకొని బాధితులకి సిఐ అందజేశారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఎవరైనా తన మొబైల్ ఫోన్స్ ని పోగొట్టుకున్నప్పుడు వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో అప్లోడ్ చేయించుకోవాలని జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్. రామకృష్ణ సూచించారు.

## ప్రమాద బీమా చెక్కు పంపిణీ

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన తాండ్ర శ్రీహాస్ గత కొన్ని సంవత్సరాల క్రితం అదే గ్రామ పోస్ట్ ఆఫీసు లో బజాజ్ గాగ్ అనే ప్రమాద బీమా



పాలసీ తీసుకొన్నాడు. గత కొద్ది నెలల క్రితం శ్రీహాస్ రోడ్ ప్రమాదంలో మృతి చెందగా బుధవారం అతని కుటుంబ సభ్యులకు 10 లక్షల ప్రమాద బీమా చెక్కును పోస్టల్ ఇన్స్పెక్టర్ మోహన్ తో పాటు అధికారులు అందజేశారు.

### -- పోస్టల్ బీమాకై ప్రత్యేక శిబిరం...

పోస్టల్ బీమా చేసుకోవడానికి ఈనెల 31 వరకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసినట్లు జమ్మికుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ బీమాని చేసుకోవడానికి 18 నుండి 65 సంవత్సరాల వయసు వారు అర్హులని, పోస్టల్ శాఖలోని ప్రతి ఒక్క పథకాన్ని పతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి పోస్టల్ బ్యాంక్ మేనేజర్ తోర్తి రాజేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జ్యోతి రమేష్, మాజీ సర్పంచ్ ఎనగంటి విజయ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసిలు తాండ్ర శంకర్, గూడెపు సమ్మయ్య, మాజీ బిజెపి మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, బిపిఎం నిఖిత, పోస్టల్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హైటెక్ ఇంటర్నేషనల్ స్కూల్ లో కృష్ణాష్టమి సంబరాలు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలంలోని హైటెక్ ఇంటర్నేషనల్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొన్నారు. వారు తమ నటన, ప్రదర్శనలతో అందరిని అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ బి. శ్రీధర్, డైరెక్టర్లు బి. రాము, బి. కిషోర్, బి. మధు, అనిల్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. వారు విద్యార్థుల ప్రదర్శనలను ప్రశంసించి వారి ప్రతిభను ప్రోత్స హించారు. ఉపాధ్యాయులు దివ్య, పద్మ, మధుమిత, కావ్య విద్యార్థులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు. వేడుకలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

## మాదక ద్రవ్యాలు దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించాలి

-- ఏసిపి మాధవి...

**వీణవంక, ప్రభాత వార్త:** మాదక ద్రవ్యాలు దుర్వి నియోగం లేని సమాజాన్ని నిర్మించాలని ఏసిపి మాధవి అన్నారు. బుధవారం వీణవంక మండల కేంద్రంలో నషా ముక్త్



భారత్ కార్యక్రమం యొక్క వార్షికోత్సవ ప్రచార ప్రధాన కార్యక్రమంలో భాగంగా వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గల 100 మంది విద్యార్థులతో పాటు గ్రామస్థులు ఏసిపి మాధవి, రూరల్ సిఐ లక్ష్మినారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి, పోలీస్ స్టేషన్ సిబ్బంది మాదక ద్రవ్యాల దుర్వినియోగం యొక్క పరిణామాలు, మాదక ద్రవ్యాలు, సైకో ట్రాపిక్ పదార్థాల ప్రతికూల ప్రభావాలు, ప్రస్తుత మాదక ద్రవ్యాల పరిస్థితిలో వ్యక్తుల బాధ్యత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇదిలా ఉండగా ఎన్డిపిఎ చట్టం దాని శిక్షల గురించి అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలు, మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించడానికి పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు.

# భారీ వర్షాల దృష్ట్యా రానున్న 72 గంటలు హై అలర్ట్ అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు

**-అత్యవసర సమయాల్లో డయల్ 100 లేక స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించండి**

**-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రానున్న 72 గంటల పాటు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించిందని,భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఒక ప్రకటనలో సూచించారు.కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని పేర్కొన్నారు.పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే,స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందాలని తెలిపారు.అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. వర్షాలు కురుస్తున్నందున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజల భద్రత, ప్రాణా రక్షణను దృష్టిలో పెట్టుకొని డ్యామ్స్, పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగిందని, సాధారణ పరిస్థితి వచ్చే వరకు అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లకూడదని సూచించారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు పోలీసు వారి సూచనలు, సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదన్నారు. చెట్ల కింద, ప్కాడెన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదని, విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదని తెలిపారు. ఎవ్వరు కూడా ఎట్టి పరిస్థితుల్లో కూడా చెరువులోకి, నాలాలు, డ్యామ్స్, వాటర్ ఫాల్స్, చేపలవేటకు గాని వెళ్ళరాదని సూచించారు.స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్అండ్‌బి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్లపై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్, బారిగేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని, ప్రత్యేక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని, వర్షానికి రోడ్లు కొట్టుకు పోయి, గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించాలని సూచించారు. వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జిల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదని సూచించారు.

# వనమహోత్సవంలో మహిళలు భాగస్వాములు కావాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

వన మహోత్సవంలో ప్రతి మహిళా భాగస్వామురాలు కావాలని రామగుండం శాసన సభ్యులు అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం రామగుండం నగరపాలకసంస్థ కార్యాలయ ఆవరణలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సంధర్భంగా స్వశక్తి మహిళ లతో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకానికి కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తున్న నేపథ్యంలో వాటిని నాటడం , సంరక్షణా పనులను కూడా మహిళా సంఘాలకే అప్పగిస్తే అవినీతికి తావు లేకుండా ఉంటుందని అన్నారు. మహిళలు తమ కుటుంబ సభ్యుల పేర్లపై మొక్కలు నాటి సంరక్షిస్తే పర్యావరణానికి మేలు చేసినవారవుతారని అన్నారు.స్వశక్తి మహిళలను వివిధ వ్యాపారాలలో భాగస్వాములను చేసి కోటీశ్వరులను చేయాలని తమ ప్రభుత్వం కంకణం కట్టుకొని అనేక ప్రోత్సాహకాలు అందజేస్తుందని అన్నారు.స్వశక్తి మహిళా సంఘాలను చైతన్య పరిచి వారికి సబ్సిడీ రుణాలు ఇప్పించి ఆర్ టి సి బస్సులు , సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయించడం జరుగుతున్నదని అన్నారు. రామగుండంలోనూ త్వరలో ఈ తరహా యూనిట్లు ప్రారంభం కానున్నాయని అన్నారు.అంతర్గాంలో మహిళల ఉపాధి కోసమే రూ 2.00 కోట్ల అంచనా వ్యయంతో ఒక ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనపై ఆశక్తి ఉన్న స్వశక్తి మహిళలు ముందుకు రావాలని అన్నారు. రామగుండం నగరంలో అనేక అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. అభివృద్ధి పనులు జరుగుతున్న క్రమంలో తవ్వకాలతో



కొంచెం ఇబ్బందులు ఎదురవుతే సర్దుకొని సహకరించాలని అన్నారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.మహిళలను తమ ప్రభుత్వం మహాలక్ష్మీగా గౌరవిస్తూ ఆర్ టి సి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నదని అన్నారు. ఒక్క గోదావరిఖని ఆర్‌టి సి డిపో బస్సుల్లోనే ఏడాదిలో 3.5 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని అన్నారు. ఇందిరానగర్,ఇందిరమ్మ కాలనీ ,పికె రామయ్య క్యాంప్ తదితర అన్ని మురికివాడల్లో సకల వసతులు కల్పించి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో సప్తగిరి కాలనీ ముంపు కు గురి కాకుండా వరద కాలువ నిర్మించడం తో భవనాల నిర్మాణం పెరిగి అందమైన కాలనీగా రూపుదిద్దుకుంటున్నదని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు , ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందజేయడం జరిగిందని అన్నారు. రూ 10 .00 కోట్ల అంచనా వ్యయంతో డబల్ బెడ్ రూమ్ కాలనీలో మౌలిక వసతులు కల్పించడం జరుగుతున్నదని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ),కమిషనర్( ఎఫ్ఎసి) జె. అరుణ శ్రీ మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా ఈ ఏడాది రామగుండం నగర పాలక సంస్థకు 4, 80, 000 మొక్కలు నాటాలని లక్ష్యం విధించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 1, 92,000 మొక్కలు ఇంటింటికీ పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని అన్నారు.రామగుండం నగరపాలక సంస్థ నిర్వహిస్తున్న నర్సరీ లతో పాటు యాభ య్ వేల మొక్కలు హెచ్ ఎం డి ఎ నర్సరీ ల నుండి తెప్పించడం జరిగిందని అన్నారు . గృహస్థులకు నచ్చిన మొక్కలను ఇవ్వడంతో పాటు మెప్మా ఆర్ పి లు రిజిస్టర్ లో నమోదు చేసుకొని మొక్క పెరుగుతున్న తీరును కూడా రికార్డు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , వన మహోత్సవం డి ఇ ఇ షాభాజ్ ,ఎ ఇ తేజస్విని , జూనియర్ అసిస్టెంట్ సాయి ,మెప్మా టి ఎం సి మోనిక తో పాటు తాజా మాజీ లు స్వామి , బొంతల రాజేష్, ముస్తాఫా , ఆర్ పి లు , స్వశక్తి మహిళలు పాల్గొన్నారు. అనంతరం మల్కాపూర్ శివారు లోని డంపింగ్ యార్డ్ లో పదిహేనవ ఆర్థిక సంఘం నిధులు రూ 83.00 లక్షల అంచనా వ్యయంతో డ్రై రీసోర్స్ కలెక్షన్ సెంటర్, కంపోస్ట్ షెడ్ నిర్మాణ పనులకు శిలా ఫలకం ఆవిష్కరించి రామగుండం శాసన సభ్యులు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ , రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , నగర పాలక సంస్థ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ శివానంద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

## టి.ఎల్.ఎం. మేళాలో బోధన పరికరాల ప్రదర్శన

**వెనుకబడిన విద్యార్థుల కు ఎంతో దోహదం చేస్తాయి**

**డీఈవో మాధవి**

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం మండల విద్యాధికారి వై. రమేష్ ఆధ్వర్యంలో టి.ఎల్.ఎం. మేళా ఉత్సాహభరితంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి మాధవి హాజరై రిబ్బన్ కట్ చేసి జ్యోతిని వెలిగించి మేళాను ప్రారంభించారు ఈ సందర్భంగా మండలంలోని ప్రాథమిక ,ప్రాథమికున్నత పాఠశాలలో బోధిస్తున్నటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు 28 మంది ఉపాధ్యాయులు రూపొందించిన 60 వినూత్న బోధనోపకరణాలను పర్యవేక్షించి బోధనోపకరణాలు ఆకట్టుకున్నాయి డిఇఓ మాధవి అన్నారు అనంతరం అధికారులు మాట్లాడుతూ, ఎఫ్.ఎల్.ఎన్. ప్రోగ్రాం బలోపేతానికి, చదువులో వెనుకబడిన విద్యార్థుల అభ్యాసాభివృద్ధికి ఈ పరికరాలు దోహదం చేస్తాయని అన్నారు ఈ కార్యక్రమం అధ్యంతం చాలా ఉత్సాహంగా ఆకట్టుకునే విధంగా ఆహ్లాదంగా ముగిసింది ఇందులో ఎంపికైన పదిమంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేసినారు ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో. జి తిరుపతి, పొత్కపల్లి ఎస్.ఐ. దీకొండ రమేష్, జ్యూరీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు, ఎం.ఆర్.సి. సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



నాషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు. జిఎం బి.వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగాన్ని నిరోధించేందుకు, సమాజంలో అవగాహన పెంపొందించేందుకు సంకల్పబద్ధతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలు ఎలాంటి చెడు అలవాటులకు ఆకర్షించబడకుండా గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం సివిల్ ధనుంజయ, ఎస్ఈ పర్చేజ్ పండరీనాథ్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైఎస్ఇ వినయ్ సాగర్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్,ఐటి మేనేజ్మెంట్ ట్రైనీ అశ్వనీ, సీనియర్ పర్సనల్ అధికారి సాధన్, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రెటరీ మహేందర్ తదితరులున్నారు.

## ఘనంగా చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) రామగుండం బ్రాంచ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎల్ఐసి రామగుండం బ్రాంచ్ కార్యాలయంలో వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ గోపతి మల్లేష్, ఆఫీస్ సిబ్బంది, వికాశాధికారుల అసోసియేషన్, ఏజెంట్ల సంఘం అసోసియేషన్, క్లియ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భాస్కర్ల కుమారస్వామి, బూర్ల దామోదర్,చింతం శ్రీనివాస్, శేనం రాజయ్య, బుచ్చిరాజం, పోలె రాజు, ఆకుల సురేష్, రామగుండం బ్రాంచి ఏజెంట్ల సంఘం అధ్యక్షులు జనగామ సదయ్య, ప్రధానకార్యదర్శి కటకం సతీష్, కోశాధికారి అంబాల బాబు తదితరులున్నారు.

## విద్యార్థులకు క్రీడా యూనిఫారాల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ సిటీలోని ఎల్కలపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం క్రీడా యూనిఫారాలను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు పిడిజి లయన్ ఎస్‌వి తపాడియా సహకారంతో 100 మంది విద్యార్థులకు ఈ క్రీడా యూనిఫారాలను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, కార్యదర్శి సారయ్య, ట్రెజరర్ రాజేంద్ర కుమార్ అధ్యక్షతన ఈ యూనిఫారాలను అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు గంగాధర్, రీజియన్ చైర్మన్ రాజేందర్, జిఎంటి కో ఆర్డినేటర్ రామస్వామి, క్లబ్ సభ్యులు గుండా రాజు, సత్యనారాయణ, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండండి.. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇప్పటికే బయట ప్రాంతాలలో అపారనష్టం జరిగిందని, రానున్న రెండు, మూడు రోజులు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వీస్తరంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వాతవారణ శాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం రెడ్ అలర్ట్ ప్రకటించిందని హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండి, అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, అధికార యంత్రాంగం వెంటనే ముందస్తు సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి బుదవారం విజ్ఞప్తి చేసారు. హుజురాబాద్‌లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నియోజకవర్గంలో ఐదు మండలాల పరిధిలోని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి విపత్తునైన ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. తాను హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోనే ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఎక్కడ సమస్య తలెత్తిన వెంటనే అధికారులు తన దృష్టికి తీసుకురావాలని



ఆయన కోరారు. వర్షాల వల్ల ప్రజలకు ఏ ఇబ్బంది తలెత్తిన తక్షణమే సహాకార చర్యలు చేపడుతామని ఆయన అన్నారు. ప్రజలకు వర్షాల వల్ల ముప్పు కల్గితే ఏ సహాయం అందించాలన్న ఎల్లవేళలా సిద్ధం అన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు, పశువులకు ఎలాంటి ప్రాణహానీ కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో ప్రజలు అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతులు విద్యుత్ మోటర్‌లు ఆన్, ఆఫ్ చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, తడిచేతులతో తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పొలాల వద్దకు వెళ్లడానికి వాగులు, వరదల్లో దాటడానికి ప్రయత్నాలు చేయవద్దని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

# మృతుని కుటుంబానికి ఎస్‌బిఐ భీమా చెక్కు అందజేత

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

దూరదృష్టవశాత్తు ఇంటి పెద్ద మృతి చెందాడంటే ఆ కుటుంబానికి ఎటు తోచని స్థితి, ఆర్థికంగా చితకనపడిపోతారు. అలాంటి వారికి భీమా ఉంటే ఆర్థికంగా చేయుతనిచ్చన వారవుతారు. ఇక్కడ అలాంటిదే కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న పూలాల కుమారస్వామి గత కొంత కాలం క్రితం మృతి చెందాడు. అతను ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చేసుకోవడం వల్ల ఆ కుటుంబానికి 10లక్షల భీమా వర్తించింది. ఆ చెక్కును బుధవారం మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ చేతుల మీదుగా మృతుడి భార్య పూలాల సుమలతకు 10లక్షల భీమా చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా కమీషనర్ మహ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవించే సమయం ఎవరికి తెలయదని, ముందుగా ప్రతి ఒక్కరు, వారి కుటుంబ సభ్యులకు ఇటువంటి పాలసీలు చేయిస్తే ఆ

కుటుంబం ఆర్థికంగా చితకనపడిపోకుండా ఉంటుందని ఆయన అన్నారు. 18సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి వ్యక్తికి ప్రభుతరంగ సంస్థలోని భీమా కంపెనీలను ఎంపిక చేసుకుని, విధిగా భీమా పాలసీ తీసుకోవాలని, ఆ వ్యక్తికి దూరదృష్టవశాత్తు జరగరానిది జరిగిపోతే నిన్న చేసిన భీమా ఆ కుటుంబానికి రేపటికి ధీమాగా నిలుస్తుందని కమీషనర్ అయాజ్ అన్నారు. ఇప్పటికైన భీమా తీసుకుని వారు భీమా చేయించుకుంటే వారి కుటుంబాలకు భరోసాగా ఉంటుందని ఆయన విజ్ఞప్తి చేసారు. అనంతరం ఎసిబిఐ లైఫ్ ఇన్సూరెన్స్ టెరిటరీ మేనేజర్ భీమని రమేష్‌బాబు మాట్లడుతూ మృతుడు



పూలాల కుమారస్వామి పాలసీ మూడు సంవత్సరాల ప్రీమియం చెల్లించడం జరిగిందని, గుండెపోటు రావడం వల్ల అతని కుటుంబానికి 10లక్షల భీమా సొమ్ము వెంటనే అందించడం జరిగిందన్నారు. అతను కట్టవల్సిన రెండు కిస్తీలను ఎస్‌బిఐ లైఫ్ కంపెనీ చెల్లిస్తుందని, తద్వారా 25 సంవత్సరాలు నిండిన తన పాపకు మెచ్యూరిటీ అమౌంట్ అందు తుందన్నారు. భీమా చెక్కు పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఎస్‌బిఐ మిత్రులు జడల చిరంజీవి, బోగోజు అనిల్, మేకల వేణుగోపాల్, మున్సిపల్ సిబ్బంది ఉస్మాన్ పాషాలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ భారిన పడవద్దు.. ఎక్సైజ్ సిఐ మాధవిలత

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



నేటి ఆధునిక సమాజంలో సామాజిక మాధ్యమాలలోని చెడు వ్యసనాలను సమాజంలో ఉన్న చెడు స్నేహాల వల్ల నేటి యువతరం తొందరగా మత్తు పదార్థాలకు, డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని చిన్న వయస్సులోనే వారి ఆరోగ్యం క్షీణించిపోయి, మృత్యువుకు చేరవవుతున్నారని బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని డ్రగ్స్ భారిన పడవద్దని జమ్మికుంట ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాధవిలత డిగ్రీ, పిజీ విద్యార్థులకు హితబోధచేసారు. బుధవారం పట్టణంలోని గాయత్రి డిగ్రీ, పిజీ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు డ్రగ్స్, మత్తుపదార్థాలపై వారికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాధవిలత మాట్లాడుతూ చిన్ననాటి నుండి కష్టపడి తల్లిదండ్రులు బిడ్డలపై ఎన్నో ఆశలు పెట్టుకుని మీ భవిష్యత్తుపై ఎన్నో కలలు కని, ఉన్నత చదువులు చదివిస్తే మధ్యంతరంగా దుర్‌వ్యసనాలకు పాల్పడుతూ వాటికి బానిసలై ఒళ్లు గుల్ల చేసుకుంటున్నారని పిన్న వయస్సులోనే పలువురు ఆసువులు బాస్తున్నారని తల్లిదండ్రుల ఆశయాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. విద్యార్థినీ, విద్యార్థులు ఎవరు కూడా జీవితంలో బ్రతికినంత కాలం మత్తు పదార్థాలకు ఆమడ దూరంలో ఉండాలని ఆమె విద్యార్థులకు హితబోద చేసారు. పలుచోట్ల డ్రగ్స్ అమ్మేటువంటి వారు డ్రగ్స్ తీసుకునేటువంటి వారిని గుర్తించి, ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సిఐ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ముష్కె వీరరాజు, ప్రిన్సిపల్ కుమారస్వామి, అధ్యాపకులు రాజశ్రీ, అంజిబాబు, రమేష్, సాగర్, ఎక్సైజ్ కానిస్టేబుల్ వి పెద్దన్న, యండి ఫయాజోద్దిన్, శైలజలతో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థినీ, విధ్యార్థులు పాల్గొన్నారు.

# కమలాపూర్ లో చేనేత కార్మికుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభం

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతొందని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ అధికారులు కూడా లబ్ధిదారులకు సలహా సూచనలు ఇస్తూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం స్టేజి వైస్ గా సత్వరమే బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నారు. బుధవారం కమలాపూర్ మండల కేంద్రంలో చేనేత కార్మికులకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ముగ్గులు పోసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు కూడా



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విషయంలో సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు పెరుమాండ్ల పరుశరాములు, మాజీ సర్పంచ్ చేరాల చంద్రకళ, మాజీ ఉప సర్పంచ్ మోటం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## అక్షయ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని ఆర్నకొండ లోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠ శాలలో ముందస్తుగా కృషా ష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు విద్యార్థులు కృష్ణుని వేషా ధారణ ధరించి ఉట్టి కొట్టే సన్నివేశాలు పలువురుని ఆక ర్షించాయి ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశలోనే సంస్కృతి సాంప్రదాయాలను తమ పాఠశాలలో నేర్పిస్తున్నామని అన్నారు వారు నేర్చుకున్న సాంప్రదాయాలు భవిష్యత్ తరాలకు వారధిగా నిలుస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## నవోదయ దరఖాస్తు గడువు ఆగస్టు 27 కు పెంపు

**చొప్పదండి ప్రభాతవార్త,** దక్షి ణ భారతదేశంలో అగ్రగామిగా నిలుస్తున్న చొప్పదండి పట్టణంలోని పీఎం శ్రీ స్కూల్ జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి లో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు దరఖాస్తు గడువును ఆగస్టు 27 వరకు విద్యాలయ సమితి పొడగించినట్లు నవోదయ ప్రిన్సిపల్ పి.మంగతాయారు తెలిపారు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని తెలిపారు ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించాలని కోరారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు డిసెంబర్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు ఈ అడ్మిషన్లు 2026 27 విద్యా సంవత్సరంలో భర్తీ చేస్తామని తెలిపారు ఈ విద్యా సంవత్సరం విద్యాలయ సంస్థ ముందస్తుగా ప్రవేశపరీక్షను నిర్వహిస్తుందని తెలిపారు

## కొండగట్టు అంజన్న ఆలయంలో భద్రతా తనిఖీలు

**మల్యాల, ప్రభాతవార్త**

ప్రముఖ ఆలయాలలో భద్రత చర్యలు భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం భద్రత తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా డాగ్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ టీం ల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన ద్వారం, మండపం, భక్తులు ప్రవేశ, నిష్క్రమణ దారి, పార్కింగ్ ఏరియా, భక్తుల వసతి గృహాలు



పరిసర ప్రాంతాలను, ఆలయ పరిసరాలలో అనుమానస్పద వస్తువులు సంచులు , భక్తులు ఎక్కువ రద్దీగా ఉండే ప్రదేశంలో కూడా తనిఖీలు జరిపారు, జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రముఖ పుణ్యక్షేత్రాలలో, పండుగలు ప్రత్యేక రోజుల్లో భద్రత చర్యలు మరింత కట్టుదిట్టం చేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు, ప్రజల సహకారంతోనే భద్రత చర్యలు సమర్థవంతంగా కొనసాగుతాయని అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, వాహనాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా 100 నెంబర్ కి సమాచారం అందజేయాలని వారు సూచించారు,

# కలల సౌధం ఇందిరమ్మ ఇండ్ల రూపంలో అల్లుకుంది

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ప్రభాతవార్త కొనరావుపేట:

కలల సౌధం ఇందిరమ్మ ఇండ్ల రూపంలో అల్లుకుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. కోనరావుపేట మండలం కొలనూరు పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో కలకుంట్ల లక్ష్మణ్ రావు, రమణ దంపతులు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారు అయిన ఆడబిడ్డ రమణకు చీర సారే పెట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల స్వంత ఇంటి కల నెరవేరుతున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని. కోనరావుపేట మండలం కొలనూరు పరిధిలోని గొల్లపల్లి ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని గుర్తు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లును ఈ రోజు ప్రారంభించామని తెలిపారు.గ్రామాల్లో ఆనాడు కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లే తప్ప గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా కట్టించలేదని విమర్శించారు. రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు చూపిస్తే మేము ఓట్లు అడగం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేని ఊరు మేం చూపిస్తాము మీరు ఓట్లు అడగకుండా ఉండాలి అని సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో మేం చేసిన సవాలను స్వీకరించలేదని పేర్కొన్నారు. ఆనాడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేరుస్తూ ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు..ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారు సంతోషంగా తాము పదిలంగా అల్లుకున్న ఇందిరమ్మ ఇల్లు అనీ ఆనందంతో అంటున్నారని విప్ పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ



పథకాలను అమలు చేస్తున్నామని, ఆనాడు చేసినట్లుగా నేడూ గృహ ప్రవేశ సమయంలో చీర సారే పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల జమ చేశామని, రైతు బీమా కు 3 వేల కోట్ల అందించామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సజావుగా సాగడానికి కృషి చేస్తున్న అధికార యంత్రాంగనికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రానున్న దసరా పండుగకు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేసుకోవాలని విప్ ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, జిల్లా నాయకుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుక హాజరైన చల్మెడ లక్ష్మీ నరసింహారావు

చందుర్తి జులై 13 ప్రభాతవార్త:



చందుర్తి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మేనకోడలు,చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన వంగ సత్తయ్య పద్మ కూతురు లహరిక ప్రవీణ్ వివాహం వేములవాడ పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో బుధవారం జరగగా ఈ వివాహ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ ్మనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, అలాగే సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్, మ్యాకల ఎల్లయ్య, ఈర్లపల్లి రాజు, డప్పుల అశోక్, ఏనుగుల శ్రీనివాస్ తదితరులు నూతన వధూవరును ఆశీర్వదించారు. అలాగే చందుర్తి తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాధ, ఎంపీఓ ప్రదీప్ జూనియర్ అసిస్టెంట్ రమాదేవి, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు ఆర్ ఐ లు శ్రీనివాస్, మహేందర్ పాత్రికేయులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: ఎస్సై ప్రశాంత్ రెడ్డి

ప్రభాతవార్త కొనరావుపేట:



విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి అన్నారు కోనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో మత్తు పదార్థాలపై కమ్యూనిటీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం వల్ల శారీర కంగా మానసికంగా సామాజికంగా నష్టాలు ఎలా ఉంటాయో వివరించారు. మత్తు పదార్థాలు అమ్మిన సేవించిన అలాంటి సమాచారం ఉంటే 100,1908 నంబర్‌కి కాల్ చేయాలని కోరారు వారి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శివకుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## గత పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మించని బిఆర్ఎస్

**- ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా కాంగ్రెస్ పాలనలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మంచలేదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మాణం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. బుధవారం వేములవాడలోని సుభాష్ నగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కడప పూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పాల్గొన్నారు. పలు ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లబ్ధిదారులకు చీర, సారెను బహుకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకని అన్నారు. నియోజక వర్గ పరిధిలో చాలా ఇండ్లునిర్మాణ దశలో ఉన్నాయని, ఇప్పటికే బేస్‌మెంట్ పూర్తి చేసుకొని నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని నిరుపేదలు, గూడు లేని వారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించిందని తెలిపారు.

## ఇసుక టిప్పర్‌ను అడ్డుకున్న గ్రామస్తులు

ప్రభాతవార్త కొనరావుపేట:

మలకపేట రిజర్వాయర్ నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ ను మల్కాపేట గ్రామస్తులు పట్టుకొని రెవెన్యూ అధికారులకు అప్పగించారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఇసుక లేక ఎన్నో నిర్మాణాలు ఆగిపోయానని ప్రభుత్వం అక్రమంగా తరలిస్తుంటే పట్టించుకోవడంలేదని వెంటనే అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అడ్డుకోవాలని కోరారు ఈ విష యమై రెవెన్యూ అధికారులను కోరగా వారు పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

# వేములవాడ వార్త

## యూరియా కోసం రైతుల తిప్పలు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలం మానాల సొసైటీ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారుల సమక్షంలో బుధవారం యూరియా పంపిణీ చేశారు. వ్యవసాపనులను వదులుకొని యూరియా కోసం ఉదయం నుండే రైతు వేదిక వద్ద రైతులు బారులు తీరారు. 230 యూరియా బస్తాలు రావడంతో వాటి కోసం రైతులుఎగబడ్డారు. 10 ఎకరాలు ఉన్న రైతులకు కూడా ఒకటే యూరియా బస్తా ఇస్తుండటంతో రైతులు అధికారులతో వాగ్వివాదం పెట్టుకోవడంతో పోలీస్ బందోబస్తుమధ్య అధికారులు యూరియా పంపిణీ చేశారు.

## రాజన్నను దర్శించుకున్న మాజీ మంత్రి

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మాజీ మంత్రి, తెలంగాణ మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ జి.రాజేశం గౌడ్ కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకున్నారు. స్వామివారి ఆలయంలో ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం మాజీ మంత్రి, ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు, అర్చకులు ప్రత్యేక దర్శనం, పూజా కార్యక్రమాలను సమకూర్చగా, రాజేశం గౌడ్ స్వామివారి ఆశీర్వాదాలు అందుకొని రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులు, అభ్యున్నతి కోసం ప్రార్థనలు చేశారు.

## వేములవాడ రాజన్న అనుబంధ ఆలయాల్లో ఈఓ సందర్శన

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న ఆలయాలను దేవస్థానం ఈఓ రాధాబాయి బుధవారం సందర్శించారు. శ్రీ బద్ది పోచమ్మ ఆలయం, శ్రీ బీమేశ్వరాలయం, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయాలను దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల నిర్వహణపై సమీక్ష చేపట్టారు. డిసిఆర్‌లను పరిశీలించారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి, పరిశుభ్రత, భక్తుల కోసం అందుబాటులో ఉన్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఆలయాలను సందర్శించే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, మర్యాదపూర్వకంగా వారికి సేవలందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని ఈఓ సూచించారు. ఈఓ వెంట ఆలయాల పర్యవేక్షకులు ఊడేపు వెంకట ప్రసాద్, ఆలయ ఇన్‌స్పెక్టర్ శ్యాం, ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మంథనిలో హర్గర్ తిరంగా ర్యాలీ

మంథని,ప్రభాతవార్త:




మంథని పట్టణంలోని హర్గర్ తిరంగా ర్యాలీ బుధవారం కేంద్ర రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని భారతీయ జనతా పార్టీ మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో హర్గర్ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీలో ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి, కొండపాక సత్య ప్రకాష్ పాల్గొన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్ లో భాగంగా మంథని పురవీధుల గుండా సాగిన ఈ హర్గర్ తిరంగా ర్యాలీ లో భారీ ఎత్తున మంథని పాఠశాలలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు మంథని పురవాసులు వివిధ పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చందుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటి పైన మువ్వన్నెల త్రివర్ణ పతాకం ఎగరాలి ప్రతి మనిషి గుండెల్లో దేశభక్తి పొంగిపొర్లాలి మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ దేశాన్ని ప్రపంచ స్థాయిలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా మార్చడానికి ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులనే వాడాలి



అంటూ పిలుపునివ్వడం జరిగిందని దానికి మనందరం కట్టుబడి ప్రయత్నం చేయాలని దేశ ప్రయోజనాల కోసం పార్టీలు పక్కన పెట్టి అందరం ఏకధాటిపైకి వచ్చి ఒకే మాటగా ముందుకు సాగాలని పిలుపునిస్తూ ఆపరేషన్ సింధూర్ తో మన దేశ సత్తా ప్రపంచాన్ని నివ్వరపరిచిందని దేశ ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పించే భారత సైన్యానికి ప్రతి భారతీయుడు వెన్నుదన్నుగా ఉండాలని. ఈనాటి బాలలే రేపటి పౌరులు ఆ పౌరులే రేపటి ఈ దేశ బలమైన దేశభక్తి కలిగిన పునాదిరాళ్లుగా మారాలని బాల్యం నుంచే పిల్లల్లో దేశభక్తి పోరాటపటిమ బలమైన ఆశయాలు నెరవేర్చుకునే ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని విద్యాసంస్థలకు వినమ్ర సూచన చేస్తూ ఈ కార్యక్రమం విజయవంతం అవడంలో సహకరించిన విద్యాసంస్థలకు మంథని పట్టణ వాసులకు వివిధ పార్టీల కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్, రాజమౌళి గౌడ్ సీనియర్ నాయకులు చిలువేరి సతీష్ పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, ఎడ్ల సాగర్ పట్టణ కార్యదర్శి వేల్పుల సత్యం నాయకులు ఈసంపల్లి కొమరయ్య, మండల నాయకులు బూడిద విష్ణు, బొల్లంపల్లి లక్ష్మణ్, తోటపల్లి మహేష్ సదానందం,పాల్గొనడం జరిగింది.

# మంథని వార్త

## కార్మిక నేత బాసాని రాజయ్య విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

మంథని, ప్రభాతవార్త:



నియోజకవర్గంలో కార్మిక నేతగా హక్కుల సాధన కోసం కృషి చేసిన హమాలి సంఘం మంథని డివిజన్ వ్యవస్థాపక మాజీ అధ్యక్షులు స్వర్గీయ బాసాని రాజయ్య విగ్రహ ఏర్పాటుకు మంథని హమాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం భూమి పూజ చేశారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలోని హమాలీ సంఘం కార్యాలయం ముందు భాగంలో బాసాని రాజయ్య విగ్రహ ఏర్పాటు కోసం హమాలీ సంఘం సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నేతల అభిమానులు, కుటుంబ సభ్యుల మధ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో వివిధ రంగాలోని కార్మికులు, హమాలీల హక్కుల కోసం బాసాని రాజయ్య పోరాడటం తోపాటు వారిని ఏకం చేసి గ్రామ గ్రామాన హమాలీ సంఘాలను నెలకొల్పి చట్టబద్ధంగా వారికి రిజిస్ట్రేషన్ చేసి అనేక విధాలుగా సహాయ సహకారాలు అందించారన్నారు. రాజయ్య జీవితకాలం కార్మిక వర్గాల పక్షపాతిగా బతికారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం అధ్యక్షుడు మల్లయ్య,ప్రధాన కార్యదర్శి మల్లేష్,బుక్క పుల్లయ్య,పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్,ఎంసీ చైర్మన్ కొదురుల వెంకన్న,ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్,మాజీ సర్పంచ్ వొడ్నాల శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమసురేష్‌రెడ్డి,కొండేల మారుతి,మాజీ ఎంపీపీ కొండ శంకర్,సీపీఎం నేత బూడిద గణేష్,మాజీ ఏఎంసీ చైర్మన్ ఆకుల కిరణ్, శ్రీపతి బానయ్య, మంథని సత్యం, బాసాని రమేష్, చింతల గోవింద్ లు పాల్గొన్నారు.

## రైతాంగానికి సరిపడా ఎరువులను అందించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట బుధవారం రైతులు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో రైతులు ఎరువుల కోసం రోజుల తరబడి తిరుగుతున్నారని రైతులకు సకాలంలో ఎరువులను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం అధికార యంత్రాంగం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో రైతాంగానికి సకాలంలో ఎరువులు అందడం లేదని అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి ఎరువులను సరఫరా చేసి రైతాంగానికి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతాంగాన్ని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## మాదకద్రవ్యాల వినియోగం ఆరోగ్యానికి నష్టం కలిగిస్తుంది ఆర్జీ3 జి.యం

రామగిరి,ప్రభాతవార్త:



మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యానికి నష్టం కలిగిస్తుందని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. బుధవారం యాంటీ డ్రగ్స్ డే మాదకద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జియం కార్యాలయం నందు అధికారులు, ఉద్యోగులు మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను చేయడం జరిగింది. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యానికి, కుటుంబ సమైక్యతకు అపార నష్టం కలిగిస్తుందని యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యమైన జీవితాన్ని గడపాలని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా కొనసాగాలని అన్నారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, రవికుమార్, అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్. వెంకటరమణ, ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భాను ప్రసాదరావు, ఐఇ డీజీయం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సర్వే అధికారి జనార్ధన రెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, పర్చేజ్ అధికారి ఇ.నాగేశ్వరరావు తోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషి తో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి ఆర్జీ3 జి.యం

రామగిరి , ప్రభాతవార్త:



నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడం లో భాగంగా సంబంధిత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో, భద్రతతో విధులు నిర్వహించాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా బుధవారం రామగుండం3 ఏరియా లోని ఓసిపి2 ఉపరితల గని లో నిర్వహించిన కార్యక్రమాన్ని రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడంతోపాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం,సమిష్టి కృషితో అందరం భద్రతతో విధులు నిర్వహిస్తూ, ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషిచేయాలని అన్నారు. ఈసమావేశం లో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి,నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు.దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఇట్టి అవగాహన సమావేశాలను మూడు బదిలీ(షిఫ్ట్ )లలోగల ఉద్యోగులకు తెలియజేయడం జరుగుతుంది. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లి లో తిరంగా యాత్ర

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు ఆదేశాల మేరకు జూలపల్లి లో తిరంగా యాత్రను చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం నుండి మల్లన్న దేవుని టెంపుల్ దగ్గర నుండి చిన్న బడి నుండి మళ్లీ అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఆపేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొప్పుల మహేష్,కంకణాల జ్యోతిబసు, పెద్దపల్లి బిజెపి జిల్లా కార్యదర్శి తీగల అశోక గౌడ్,శంకర్,సంపత్, నరసయ్య,సంపత్ రెడ్డి,రమేష్, భూసారపు రవీందర్ గౌడ్, గంగారెడ్డి,పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు .

## మాదక ద్రవ్యాల విక్రయాలు, వినియోగం చట్టరీత్యా నేరం

మత్తు పదార్థాలపై ఎలాంటి సమాచారం ఉన్న ఇవ్వండి

ముత్తారం,ప్రభాతవార్త:



మాదక ద్రవ్యాల విక్రయాలు, వినియోగం చట్టరీత్యా నేరమని ముత్తారం పోలీసులు అన్నారు. ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మాదక ద్రవ్యాల నివారణపై బుధవారం అవగాహన కల్పించారు. ముందుగా విద్యార్థులు, ఉపాధ్యాయులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా హెడ్‌కానిస్టేబుల్ మధునయ్య మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్ నాశనమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, బంగారు భవిష్యత్‌ను నిర్మించుకోవాలని సూచించారు. ప్రధానంగా యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి పడి డబ్బు కోసం నేరాల వైపు వెళ్లి విలువైన భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని, మత్తుకు అలవాటు పడి తమ విలువైన భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని అన్నారు. గ్రామంలో మత్తు పదార్థాలపై ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ పోలీసు సేవలు అందుబాటులో ఉంటాయని, పోలీసు సహాయం కావాలనుకునే సమయంలో 100కు కాల్ చేయాలని, దగ్గరలో ఉన్న బ్లూకోల్ట్ సిబ్బంది నిమిషాల వ్యవధిలో వచ్చి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అశోక్, రాజాకుమార్, సుమంత్ రెడ్డి, హోంగార్డ్ గోపాల్ ఉన్నారు.

# ధర్మపురి వార్త

# స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### -బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి

పెగడపల్లి, ప్రభాతవార్త:

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష ్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మద్దులపల్లి గ్రామంలో బుధ వారం నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కంబల్ల తిరుపతి, నాయకులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, గుర్రం తిరుపతి రెడ్డి, ఉప్పులంచ లక్ష ్మణ్, ,తీర్మాని నరసింహారెడ్డి, వెల్మ సత్యనారాయణ రెడ్డి, రాచకొండ ఆనంద్,



ముద్దం మల్లేశం, ,మడిగల తిరుపతి, సురకంటి రాఘవరెడ్డి, సొల్లేటి సంతోష్, నాగుల రాజశేఖర్ గౌడ్, భోగ లక్ష్మీ ్మనారాయణ, పెంటల శ్రీనివాస్, సాయిల్ల ఎల్లయ్య, కంబల్ల ముని, తోడేటి మల్లేష్, వెలకంటి కిషన్, నుంసావత్ చిరంజీవి, పట్నూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో రక్తదాన శిబిరం

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి బ్లడ్ బ్యాంక్ వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గ్రూప్ నిర్వాహకుల ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం అందించాలనే ఉద్దేశంతో ధర్మపురికి చెందిన కస్తూరి శరత్ 10 ఏళ్ల క్రితం ధర్మపురి బ్లడ్ బ్యాంక్ పేరుతో వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేశాడు. రక్తం అవసరం ఉన్న రోగులకు సదరు వాట్సాప్ గ్రూప్ సభ్యులు నేరుగా వారి వద్దకు వెళ్లి ఉచితంగా రక్త దానం చేస్తున్నారు. తాము కొనసాగిస్తున్న సేవలు మరింత మందికి ఉపయోగపడాలని భావించిన వాట్సాప్ గ్రూప్ నిర్వాహకులు కస్తూరి శరత్, బండారి రంజిత్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇట్టి రక్తదాన శిబిరంలో 32 మంది రక్త దానం చేశారు. దాతల నుండి సేకరించిన రక్తాన్ని జగిత్యాల ప్రభుత్వ



ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకు కు అందించారు. అలాగే శిబిరంలో పాల్గొన్న వారి రక్త నమూనాలు సేకరించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాలకు చెందిన చిన్న పిల్లల వైద్యులు డా. ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దానం చేస్తే ఒక ప్రాణాన్ని కాపాడినట్లేనని అన్నారు. ఆరోగ్యవంతులు మాత్రమే రక్తాన్ని దానం చేసే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెడుతూ, వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఇందారపు రామకృష్ణ, మామిడి వినయ్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గొల్లపల్లి గణేష్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ యువజన సంఘం ఎన్నిక

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ గాయత్రి మాత యువజన సంఘం నూతన కమిటీ ని నిర్వహించారు. అధ్యక్షులుగా తిప్పర్తి రాజకుమార్, ఉపాధ్యక్షులుగా మారుపాక లింగ బాబు, ఏదు లాపురం నరసింహ చారి, దుంపెటి సందీప్ ,ప్రధాన కార్యదర్శిగా సజ్జనపు రవి, సహాయ కార్యదర్శిగా ఇందూరు నిరంజన్ , కోశాధికారిగా శ్రీ కోటి నీలకంఠం, గౌరవాధ్యక్షులుగా దేవరకొండ కర్ణాకర్, సలహాదారులుగా పోలుకల దీపక్ ,తుమ్మనపల్లి బ్రహ్మచారి, కార్యవర్గ సభ్యులుగా ఎదులాపురం సాయికుమార్, రాగి వెంకటేష్, సజ్జనపు భూమా చారి, మండలజీ గురు చరణ్, దుంపేటి ప్రణయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన యువజన సంఘం కార్య వర్గాన్ని మండల,పట్టణ అధ్యక్షులు బలభక్తుల కిషన్,పోలుకల రాజగణేశ్ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శి పోలుకల రాజ గణేష్, దేవరకొండ కర్ణాకర్,ఏదులాపురం లక్ష ్మణ చారి, తాడూరి సత్యనారాయణ, కట్ట సత్యనారాయణ పాల్గొన్నారు.

# నూతన స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసుకోవాలి



గొల్లపల్లి, ప్రభాతవార్త :

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో సామాజిక చేకూర్పు – నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు విభిన్న ప్రతిభావంతుల సంఘాలు, కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు, వయోవృద్ధుల సంఘాలు పైన శిక్షణ కార్యక్రమము మండల కేంద్రంలోని శ్రీ సాయి మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం విమోచన మాట్లాడుతూ మండలంలోని స్వయం సహాయక సంఘాల్లో చేరని మహిళలను నూతన సంఘాలు ఏర్పాటు చేపించి సంఘాలలో చేర్పించాలని అన్నారు.వృద్ధ,కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు శ్రీనివాస్, గంగాధర్, మహేష్, మల్లేశం, మండల సమాఖ్య అధ్యక్షురాలు మార్క్యం వజ్ర, కార్యదర్శి కొత్త మమత, కోశాదికారి కనపర్తి సారిక, మండల సమాఖ్య సిబ్బంది మోహన్, అంజలి, రవి, వివిధ గ్రామ సంఘాల ప్రతినిధులు మరియు వివో ఏ లు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువగా పాలన

### -మంత్రి లక్ష్మణ్ కుమార్

ఎండపల్లి ప్రభాత వార్త:



ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు పాలన మరింత చేరువైందని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను క్షేత్రస్థాయిలో అందించడంలో అధికారులదే కీలక పాత్ర అని మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించి ఎంపిడివో ఉప్పారపు నరేష్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంవదర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులు అంకిత భావంతో పని చేసి ప్రజలకు సేవలందించాలని , ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందేలా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఎంపిడివో నరేష్ కుమార్, పిసిసి కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మాజీ సహకార సంఘం చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పెరిగిన గోదావరి నీటిమట్టం

ధర్మపురి,ప్రభాతవార్త:



గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో పాటు కడెం ప్రాజెక్ట్ నుండి నీటిని వదలడంతో ధర్మపురి గోదావరి నదిలో నీటిమట్టం పెరిగింది.వర్షాల కారణంతో వరద నీరు నదిలో చేరడంతో నది ప్రవాహం పెరిగింది. గోదావరి నదిలో నీటిమట్టం పెరగడంతో అధికారులు తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. నదిలోకి భక్తులు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు.

# మొక్క జొన్న రక్షణ కోసం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని శ్రీరాముల పల్లిలో మొక్కజొన్న వేసిన రైతు మొక్కజొన్న కంకులను కోతులు, పిట్టలు వినకొండ ఉండడం కోసం రైతు గడ్డం మల్లయ్య వినూత్నంగా ఆలో చించాడు గుట్ట పక్కన మొక్క జొన్న చేను ఉండటంతో కంకులను తినడానికి పిట్టలు ,కోతులు వస్తుండటంతో మొక్కజొన్న చేను చుట్టూ వల కట్టాడు అలాగే చప్పుడు కు పిట్టలు రాకుండా ఉండడం కోసం బీరు సీసాల ను తాడుతో కట్టెకు కట్టి చేను చుట్టూ వేలాడదీశాడు. పంటను కాపాడుకోవడానికి వినూత్నంగా ఆలోచించిన రైతును తోటి రైతులు అభినందిస్తున్నారు.

# నూతన స్వయం సహకార సంఘాలు ఏర్పాటు చేయాలి

సెర్ప్ ఏపీఎం రవివర్మ

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలో నూతన స్వయం సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని సెర్ప్ ఏపిఎం రవి వర్మ కోరారు. మండల కేంద్రంలో బుధ వారం వివో ఎలకు శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపిఎ రవి వర్మ మాట్లాడుతూ మండలంలో 18 నుండి 59 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న మహిళలు స్వయం సహకార సంఘం లో లేనిచో వారిని గుర్తించి , వారితో నూతన స్వయం సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని కోరారు. దివ్యాంగులను, కిశోర్ బాలికలను సంఘ సభ్యులుగా చేర్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు రవికుమార్, తిరుపతి, స్వామి, శశి కుమార్, మండల సమ్మెక్య ఓబీలు రూపా కళ, మమత, రాధ, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల మైదానంలోకి ప్రైవేట్ వాహనాలకు తీసుకురాకూడదు

### సీఐ రాం నర్సింహారెడ్డి

ధర్మపురి-ప్రభాతవార్త:



ధర్మపురి ప్రభుత్వ కళాశాల మైదానంలో విద్యార్థులు ప్రతిరోజు సాయంత్రం వేళలో ఆటలు ఆడుకుంటారని, వారికి ప్రమాదాలు జరగకుండా ప్రైవేట్ వాహనాలు కళాశాల మైదానంలోకి తీసుకురాకూడదని ధర్మపురి సీఐ రాం నర్సింహరెడ్డి పేర్కొన్నారు. కళాశాల మైదానంలో తరచుగా బైకులు, కార్లు నేర్చుకోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఇకనుండి మైదానంలో బైకులు, కార్లు నేర్చుకోవడం నిషేధించడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం వేళలో విద్యార్థులతో పాటు ఇతర చిన్నపిల్లలు మైదానంలో గడుపుతున్నారని కావున ప్రైవేట్ వాహనాలకు మైదానంలోకి అనుమతి లేదని,ఇట్టి విషయాన్ని ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లేదా కళాశాల ప్రిన్సిపాల్ అనుమతి లేకుండా వాహనాలు మైదానంలోకి వెళ్లడం,పార్కింగ్ చేయడం నిషేధమని సి ఐ పేర్కొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

◆ప్రజాపాలన ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

◆క్రీడా మైదానం పనులు ప్రారంభించిన సంక్షేమశాఖ మంత్రిఅడ్లూరి లక్ష్మణ్‌కుమార్



గొల్లపల్లి, ప్రభాతవార్త :

మహిళల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళల పేరుతో పథకాలు అందిస్తూ మహిళలకు పెద్దపీట వేస్తున్నామని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గొల్లపల్లి మండల కేంద్రం లో క్రీడా మైదానం పనులను ప్రారంభించారు, శ్రీరాములపల్లిలో ఎస్సీ కార్పొరేషన్ జగిత్యాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టుమిషన్ల , సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.స్టార్ మహిళా మండలి ఆధ్వర్యంలో ఎస్సీ యువతులకు కుట్టుమిషన్ల శిక్షణ అందించగా బుధవారం వారికి ధ్రువీకరణ పత్రాలతో పాటు ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పథకాలన్నీ (గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు,మహాలక్ష్మి, వడ్డీ లేని రుణాలు, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్) మహిళల పేర్లతోనే అమలు చేస్తున్నామన్నారు. మహిళలు స్వయం శక్తితో ఎదగాలన్నారు. మహిళలను వ్యాపార రంగంలో ప్రోత్సహించడానికి ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు మహిళలను ఓనర్లుగా చేయడం జరిగిందని మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. క్రీడ మైదానం పనుల ప్రారంభం మండల కేంద్రంలో క్రీడ మైదానానికి స్థలం లేక యువకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మంత్రి దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లగా రెవెన్యూ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ ల తో మాట్లాడి క్రీడా మైదానం నిర్మాణం కోసం ఏడెకరాల స్థలాన్ని కేటాయించి ఇటీవల ప్రోసీడింగ్ పత్రాన్ని అందించారు. బుధవారం రోజున క్రీడ మైదాన పనులను కొబ్బరికాయ కొట్టి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభ ఉండి సరైన వేదిక లేకపోవడంతో క్రీడలలో రాణించలేకపోతున్నారని వారి కోసం స్థలం కేటాయించి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో యువ నాయకుడి నుండి మంత్రి స్థాయి వరకు చేరుకున్నానని ఈ సందర్భంగా మంత్రి యువకులతో అన్నారు. యువకులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఇ డి డాక్టర్ కిషోర్, తాహసిల్దార్ అబ్దుల్ మజీద్, ఎంపీడీవో రాంరెడ్డి, ఎంపీ వో సురేష్ రెడ్డి,పి ఆర్ డి ఇ అశ్విన్,ఏ ఎం సి చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,నాయకులు రాపల్లి గంగన్న, కాసారపు అరవింద్ గౌడ్,రెవెల్ల సత్యనారాయణ,గురుజల బుచ్చిరెడ్డి,కిష్టంపేట రమేష్ రెడ్డి, చిర్ర దిలీప్,తడగొండ విజయ్,కట్ట లక్ష్మణరావు, పురంశెట్టి గౌతం,అత్తెన శివయ్య, కస్తూరి హరికిరణ్, తాడూరి సత్యనారాయణ, కొండ్ర గంగారెడ్డి, దాసరి తిరుపతి గౌడ్, ఒరుగంటి తిరుపతి, నేరెళ్ల మహేష్, నల్ల విక్రమ్ రెడ్డి, మద్దూరి నవీన్ తదితరులు

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

◆కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఐదవ వార్షికోత్సవం సందర్భంగా ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. అక్కడ ఎన్సిసి కేడెట్స్, విద్యార్థులతో కలిసి మాదక ద్రవ్యాలు నియంత్రణకు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడి పెడదోవ పట్టకూడదని సూచించారు. కళాశాలలో ఏర్పాటుచేసిన కాన్షియేన్స్ క్లబ్బులు చురుకుగా పనిచేయాలని అన్నారు. అనంతరం నషాముక్తభారత్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ పాల్గొన్నారు.

# తాళి కట్టాలంటే మత్తడి దాటాల్సిందే

తిమ్మాపూర్-ప్రభాతవార్త:



మంగళ వాయిద్యాల మధ్య జరుగాల్సిన పెళ్లి కి వరద నీరు అడ్డు వచ్చింది. గన్నేరువరం మండల కేంద్రము ఊర చెరువు భారీవ ర్షాలతో మత్తడి ప్రవాహం ఎక్కువ అయి రాకపోకలు నిలిచి పోయాయి. దీంతో మండల కేంద్రము లో పెళ్లికి చేరుకోవాల్సిన పెళ్లి కొడుకు వాహనం వరద ఉధృతి మూలంగా ఎటు కదలలేని పరిస్థితి. దీంతో విధిలేని పరిస్థితుల్లో బంధువులు పెళ్లి కొడుకును భుజాలపై మోసుకుంటూ అవతలి ఒడ్డుకు చేర్చి మరో వాహనం లో తీసుకొనివెళ్లారు.లో లెవల్ కల్వర్టు సమస్యతో గన్నేరువరం మండల ప్రజలు ప్రతీ సంవత్సరం ఇలాంటి ఇబ్బందులే ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

# సంక్షేమ పథకాల అమలుకై ప్రభుత్వం కృషి

-టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్


మెట్ పల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకై కృషి చేస్తుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ అన్నారు.పట్టణంలోని జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు తో కలిసి బుధవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన 6 గ్యారంటీల పథకాలు అమలు చేస్తుందని,పేదలకు లబ్ధి చేకూర్చే పథకాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని దోపిడీ చేసిందని,తెలంగాణను 100 సంవత్సరాల విధ్వంసం చేసిందని,గతంలో నేను ఎంపీగా ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి పనులే ఇప్పటికి కనిపిస్తున్నాయని తెలిపారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ఉద్దేశంతో కుల గణన చేపట్టిందని,దీనిని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిందని, రాష్ట్రపతి వద్ద ఫైలు ఉందని దీనిని మన రాష్ట్ర ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవడంతోనే.. అప్పుడే కేంద్రంలో బిల్లు అమలు అవుతుందని తెలిపారు.దీంతో బడుగు బలహీన ప్రజలకు ఉద్యోగులలో లబ్ధి చేకూరుస్తుందని,రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ముస్లిం లను బీసీల్లో కలపవద్దని కోరి చేస్తుందని,దీనిని ప్రజలు నమ్మవద్దని అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం ధనికులయ్యారని, పేదలు బీదవారు అయ్యారని, ఇన్ని సంవత్సరాలుగా కల్వకుంట్ల వారి ఆస్తులు గెలవకు ముందు ఎంత ఉండే.. ఇప్పుడు ఎంత ఉందో ప్రజలు గ్రహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం,తిప్పిరెడ్డి అంజిరెడ్డి,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి కెటిఆర్

వేములవాడ, ప్రభాతవార్త.



టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ వేములవాడ పట్టణంలో జరిగిన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ జడ్పిటిసి ఏశ తిరుపతి వాణిల కుమార్తె వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ జడ్పి చైర్మన్ అరుణ రాఘవ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తుల ఉమా మనోహర్ రెడ్డి, గడ్డం హనుమాన్లు, బిఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షులు గొస్కుల రవి, పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

# హుజురాబాద్ ఆర్టీసీ డిపోకు కలిసొచ్చిన రాఖీ పండుగ

## కలెక్షన్‌లో రాష్ట్రంలో రెండోవ స్థానం.. సర్వత్ర హర్షం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఆర్టీసీని ప్రజల ముందుకు తీసుకువచ్చింది. పండుగలకు, పబ్బాలకు ప్రత్యేక బస్సులు నడపడమే కాకుండా పెళ్లిళ్లకు, పేరంటాలకు.. దైవదర్శనాలకు, పర్యాటక యాత్రలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే ప్రయాణికుల మన్ననలను పొందింది. ఈ కార్యక్రమాలన్నీ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో నిత్యం కొనసాగుతూనే ఉన్నాయి. ఇటీవల రాఖీ పండుగ సందర్భంగా హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో బస్సులు ఈ ప్రాంత ప్రజలకు సరిపడ బస్సులు లేకపోయిన అంతంత మాత్రంగా ఉన్న పాత బస్సులతోనే హుజురాబాద్ డిపో నుండి 31వేల కిలోమీటర్లకు బస్సులను నడిపించి, 31లక్షల ఆదాయం తీసుకువచ్చిన డిపో యాజమాన్యం తెలంగాణ రాష్ట్రంలో కలెక్షన్‌లో రెండోవస్థానం నిలవడం పట్ల ఆర్టీసీ కార్మికుల్లో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. రాఖీ పండుగ సందర్భంగా ప్రయాణికుల వారి వారి గమ్యాలకు చేరవేసి, ఆదాయంలో ముందు నిలిచిందని, గత సంవత్సరం హుజురాబాద్ డిపోలోని బస్సులు 27వేల కిలోమీటర్లు తిరిగి 27లక్షల రూపాయలు సంపాదించడం జరిగిందని, ఇప్పుడు అంతకంటే ఎక్కువ కిలోమీటర్లు తిరిగి ఎక్కువ మొత్తాన్ని సంపాదించి రెండోవస్థానంలో నిలవడం సంతోషంగా ఉందని డిపో మేనేజర్ వి రవీంద్రనాథ్ హర్షం వ్యక్తం చేసారు. డిపోలో పనిచేస్తున్న కార్మికులు, అధికారుల సహకారం వల్ల ఈ విజయం సాధించడ పట్ల అందరికి డిపో మేనేజర్ ధన్యావాదాలు తెలిపారు.



# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ : ముంపు నివారణ చర్యలపై సమీక్ష

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

నగరంలో వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ బుధవారం పరిశీలించారు. భారీ వర్షం కురిసినప్పుడు తొందరగా ముంపునకు గురవుతున్న జగిత్యాల రోడ్డు, వన్ టౌన్ ఏరియా, నగరంలో ప్రధాన నాళాలు ప్రవహించే ప్రాంతాలను పరిశీలించారు. వరద నీరు త్వరగా వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ముంపు సమస్య పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ కు కలెక్టర్ పలు సూచనలు చేశారు. నగరంలో తరచుగా ముంపునకు గురవుతున్న ప్రాంతాల్లో పక్కుదుంటీగా డ్రైనేజీల నిర్మాణం, నాలాల ఎత్తు పెంచడం, అసంపూర్తిగా ఉన్న కల్వర్టులను నిర్మించడం



తదితర అంశాలపై చర్చించారు. వరద నీరు త్వరితగతిన వెళ్లేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషించాలని, వాటికి సంబంధించిన నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జగిత్యాల రోడ్డులో మంజూరైన ప్రధాన నాళా నిర్మాణాన్ని ప్రారంభించాలని, వన్ టౌన్ వద్దగల నాలా పునర్నిర్మాణానికి ఎస్టిమేషన్ సిద్ధం చేయాలని అన్నారు. ప్రధాన నాలాలో ఉన్న పూడికను తొలగించాలని ఆదేశించారు.

**కమాండ్ కంట్రోల్ రూమ్ సందర్శన:**

కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయి పర్యవేక్షించారు. సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించారు. పోలీస్, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో కంట్రోల్ రూమ్ పర్యవేక్షించాలని అన్నారు. కంట్రోల్ రూమ్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు తెలియజేయాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# వర్షాల నేపథ్యంలో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

రానున్న 4 రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. భారీ వర్షాలు, తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో పాటు సంబంధిత అధికారులతో కలెక్టర్ బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తమ ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని అన్నారు. 24 గంటలూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుని ప్రమాదకరంగా ఉండే నాలాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారీ వర్షాల వల్ల జిల్లాలో మనుషులకు గాని పశువులకు గానీ ఎలాంటి ప్రాణ నష్టం జరగకూడదని తెలిపారు. పాఠశాలలు, హాస్టల్స్తో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించాలని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు. ప్రమాదరంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటే గుర్తించి వెంటనే పరిష్కరించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేయాలని అన్నారు. రోడ్లపై విరిగిన చెట్లను అప్పటికప్పుడు తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఫీల్డ్ లో ఉండాలని కలెక్టర్ తెలిపారు.



**కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు:**

భారీ వర్షాల నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో సహాయం కోసం 0878 2997247 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని తెలిపారు. కంట్రోల్ రూమ్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయన్నారు. జిల్లా,మండల స్థాయి అధికారులు తమ తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్ ఏర్పాట్లపై సిపి సమీక్ష

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను సిపి గౌష్ ఆలం బుధవారం పరేడ్ గ్రౌండ్స్ నందు సమీక్షించారు. పరేడ్ రిహార్సల్స్ ను ఆయన స్వయంగా వీక్షించారు. పరేడ్లో పాల్గొంటున్న పోలీసులు, ఇతర విభాగాల కవాతును పరిశీలించి, కొన్ని సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, "స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవి. ఈ కార్యక్రమంలో పరేడ్ను అద్భుతంగా నిర్వహించాలి. దేశభక్తిని



ప్రతిబింబించేలా, ప్రేక్షకులందరినీ ఆకట్టుకునేలా కవాతు ఉండాలి," అని ఆదేశించారు. పరేడ్ భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు డీసీపీ, ఏసీపీలతో పాటు పరేడ్లో పాల్గొనే ఇతర ఉన్నతాధికారులు కూడా



పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున పరేడ్ నిర్వహణకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, క్రమశిక్షణతో కూడిన ప్రదర్శన ఇవ్వాలని కమిషనర్ వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు, ఏసిపి విజయకుమార్, ఆర్.ఐ.లు రజనీకాంత్, జానీ మియ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

### పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం ఆపేది లేదు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం ఆపేది లేదని పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షుడు గండు కృష్ణమూర్తి అన్నారు. పిఆర్టియు టిఎస్ రాష్ట్ర శాఖ రూపొందించిన సిపిఎస్ వ్యతిరేక మహాధర్నా గోడ ప్రతిని బుధవారం జిల్లా కేంద్రంలోని పాత మండల రిసోర్స్ సెంటర్ ఆవరణలో జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 35, 40 సంవత్సరాలు సేవచేసి పదవి విరమణ పొందిన సిపిఎస్ ఉద్యోగి ఆసరా పెన్షన్ కంటే తక్కువ పెన్షన్ పొందబోతున్నాడని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేస్తామని మేనిఫెస్టో లో పెట్టి అధికారంలోకి రాగానే తాత్సారం చేస్తూ ఉద్యోగుల ఆత్మాభిమానం దెబ్బతీస్తే సహించేది లేదని ఆయన అన్నారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినం సందర్భంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాకు పెద్దపల్లి జిల్లా నుండి పెద్ద సంఖ్యలో సిపిఎస్ ఉద్యోగులు తరలి రావాలని కోరారు. మెతుకు తిరుపతి, రాములు, శ్రీరాముల రాజయ్య, దొమ్మటి రాజేందర్, వేగోలపు సత్యనారాయణ, నీలం నరేందర్, శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, రాజమౌళి, సంతోష్ తదితరులున్నారు

### డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:




డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం పిలుపునిచ్చారు. నషా ముక్త్ భారత్ అభియాన్కి ఐదవ వార్షికోత్సవం సందర్భంగా కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ అధికారులతో కలిసి మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాట్లాడుతూ, డ్రగ్స్ లేని సమాజమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు, ఏసీపీలు విజయకుమార్, శ్రీనివాస్, సతీష్, శ్రీనివాస్ జి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు .

# రూరల్ ఏసిపి గా విజయ్ కుమార్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ రూరల్ సబ్ డివిజన్ ఏసిపి గా విజయ్ కుమార్ నియమితులయ్యారు. నెల రోజుల క్రితం జరిగిన బదిలీల్లో కరీంనగర్ రూరల్ ఏసిపిగా పనిచేసిన ఐపీఎస్ అధికారి బదిలీ కాగా అప్పటినుంచి కరీంనగర్ టౌన్ ఏసిపి ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. తాజాగా కరీంనగర్ కమిషనరేట్ సిసిఆర్బి ఎసిపి గా కొనసాగుతున్న విజయ్ కుమార్ కు రూరల్ ఏసిపిగా పోస్టింగ్ కల్పించారు. విజయ్ కుమార్ కరీంనగర్ టూ టౌన్ 3 టౌన్ పోలీస్ స్టేషన్లో సిఐగా పనిచేసి పదోన్నతి పొంది ప్రస్తుతం ఇక్కడే కొనసాగుతున్నారు.

# ఓరియంటేషన్ కోర్స్ శిక్షణ పూర్తి చేసిన ఉపాధ్యాయుడు

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ కు చెందిన ఉపాధ్యాయులు సయ్యద్ ఇర్షాద్ అలీ పిజిటి ఇంగ్లీష్ పాఠశాలలో నిర్వహించిన మేన్స్ పీడియా హెల్త్ అండ్ హైజీన్ ఆక్టివిటీ బెస్ట్ ప్రాక్టీస్ గా సెలెక్ట్ కావడం జరిగింది. ఇందులో భాగంగా సీ సీ ఆర్ టి, న్యూఢిల్లీ వారు నిర్వహించినటువంటి ఇన్ సర్వీస్ టీచర్స్ ఓరియంటేషన్ కోర్స్ ఎన్ ఈ పి 2020 శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ శిక్షణలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించినటువంటి కళలు, సాహిత్యం, వేషధారణ ఆహారపు అలవాట్లను గూర్చి ప్రజెంటేషన్ ఇచ్చారు. సీసీ ఆర్ టి ,న్యూఢిల్లీ వారు కళలు, సాహిత్యం, సంబంధించినటువంటి వివిధ పుస్తకాలను, మ్యాగజిన్ లను పాఠశాల లైబ్రరీకి అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలన్నింటినీ పాఠశాల విద్యార్థులందరికీ వివిధ కృత్యాల రూపంలో తెలియజేయాలని కోరుతూ సయ్యద్ ఇర్షాద్ అలీ పిజిటి ఇంగ్లీష్ ను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

# ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన మహిళను కాపాడిన లేక్ పోలీసులు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



లోయర్ మానేరు డ్యామ్లో ఆత్మహత్యకు ప్రయత్నించిన ఒక మహిళను కరీంనగర్ లేక్ పోలీసులు సమయస్ఫూర్తితో కాపాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, చందుర్తి మండలం, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మల్యాల రాజేశ్వరి (43) భూ సమస్యల కారణంగా మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించింది. ఈ విషయాన్ని గమనించిన లేక్ ఔట్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఎం.ఎ. హఫీజ్ బేగ్ వెంటనే అప్రమత్తమై ఆమెను ఆత్మహత్య ప్రయత్నం నుంచి విరమింపజేశారు. అనంతరం ఆమెను లేక్ పోలీస్ ఔట్ పోస్ట్ కు తీసుకువచ్చి, కౌన్సిలింగ్ నిర్వహించారు. అప్పటికే ఆమెపై చందుర్తి పోలీస్ స్టేషన్లో అదృశ్యం కేసు నమోదైనట్లు గుర్తించి, ఆమెను సురక్షితంగా చందుర్తి పోలీసులకు అప్పగించారు. ఆపదలో ఉన్న మహిళను కాపాడిన హోంగార్డు హఫీజ్ బెగ్ ను సిపి గౌష్ ఆలం అభినందించారు .

# అకాలవర్షానికి బాయమ్మపల్లిలో ఇల్లుధ్వంసం

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని బాయమ్మపల్లి గ్రామంలో గత పది రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి బాయమ్మపల్లి గ్రామానికి చెందిన కుక్కల మధునమ్మ అనే ఒంటరి మహిళా రైతు ఇల్లు అకాల వర్షానికి బాగా తడిసి ఇల్లు కూలిపోవడంతో ఒంటరి మహిళ ఉండటానికే ఇల్లు లేక దీనస్థితిలో ఉందని కావున ప్రభుత్వం వెంటనే ఇట్టి మహిళకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని యాదవ సంఘం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్ తోపాటు మహేందర్ ప్రభుత్వాన్ని కోరారు.